మేం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం



'మేం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని.. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపితే సీటు బెల్టు పెట్టుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం' అంటూ వాహన దారులు హామీ ఇచ్చారు. దెందులూరు మండలం సోమ వరప్పాడులో వాహనదారు లకు ఎస్ఐ ఆర్.శివాజీ అవగాహన కల్పించారు.



ఏలూరులో గంగానమ్మను దర్శించుకున్న శంబాల చిత్రం హీరో ఆది, హీరోయిన్ అర్చన

సెలవుపై వెళ్లిపోండి

» మీ వల్ల మాకు చెడ్డ పేరు.. నరసాపురం కమిషనర్ పనితీరుపై ఎమ్మెల్యే నాయకర్ ఫైర్



నరసాపురం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):నరసాపురం మునిసిపల్ కమిషనర్ అంజయ్య తీరుపై విప్ నాయకర్ మండిపడ్డారు. పట్టణంలో డపింగ్ యార్డు సమస్య తలెత్త డానికి నీ పని తీరే కారణమంటూ ఫైర్ అయ్యారు. మీ వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది.. సెలవుపై వెళ్లిపోండి అం టూ ఆగ్రహించారు. సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఈ రోజు ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది.. దీన్ని యుద్ధ ప్రతిపాదికన క్లీన్ చేయాలని.. అవసరమైతే లారీలు ఏర్పాటుచేసి గుంటూరు జిందాల్ పవర్‌ప్లాంట్‌కు తరలిం చాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలో ఆర్డీవో దాసిరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అధికారులతో సమీక్షించారు.

తిరిగి విధుల్లోకి అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి

ఏలూరు క్రైం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిగా సీహెచ్ రత్నబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు ఏలూరు జిల్లా అగ్నిమా పక అధికారిగా తోట శ్రీనివాసరావు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. రత్నబాబు గతంలో జిల్లా అగ్నిమాపక అధికారిగా పనిచేశారు. ఆయన రీజనల్ అగ్నిమాపక అధికారిగా ఉద్యోగోన్నతి పొందారు. దీంతో ఆయన ఆరు నెలలపాటు నాగపూర్‌లో శిక్షణ నిమిత్తం వెళ్లారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మళ్లీ ఇక్కడే విధుల్లో చేరా రు. ఆయనకు త్వరలో రీజనల్ ఫైర్ అధికారిగా ఎక్కడో చోట ప్రభుత్వం పోస్టింగ్ కల్పించనుంది. నూతనంగా విధుల్లో చేరిన ఆయనను అగ్ని మాపక జిల్లా సహాయ అధికారి రామకృష్ణ సిబ్బంది అభినందించారు.

గర్భం దాల్చిన టెన్త్ విద్యార్థిని



జీలుగుమిల్లి/బుట్టాయగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జీలుగుమిల్లి మండలంలోని ఓ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో టెన్త్ విద్యార్థిని గర్భం దాల్చింది. విష యం మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాల సిబ్బందికి అనుమానం రావడంతో బాలికకు వైద్య పరీక్షలు చేయిం చారు. బాలిక గర్భం దాల్చినట్టు వైద్యులు నిర్ధారించి ఏడో నెల అని తేల్చారు. బాలికను జంగారెడ్డిగూడెం ప్రభుత్వాస్పత్రికి పంపించి, ఐసీడీఎస్, వైద్యాధికారుల పర్యవేక్షణలో వుంచారు. బుట్టాయగూడెం మండలానికి చెందిన ఈ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి పది రోజులైందని, సంబంధిత అధికారులు గోప్యంగా ఉంచినట్టు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ డీఎంహెచ్‌వో జె.సురేష్‌కుమార్ ఆమె గ్రామం వెళ్లి విచారణ జరిపారు. ఇందుకు కారకుడైన బొల్లి మంగారెడ్డిపై బాధితురాలు ఫిర్యాదు చేసింది. అతనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు బుట్టాయగూడెం ఎస్ఐ దుర్గామహేశ్వరరావు తెలిపారు.

గోతులకు చెక్

పంచాయతీరాజ్ రహదారులకు రూ.92.72 కోట్లు

» జిల్లాలో అధ్వాన రోడ్ల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు.. ప్రజలు హర్షం

» ఆంధ్రజ్యోతిలో కథనాలపై ప్రభుత్వం స్పందన

జిల్లాలో రహదారులకు మహర్దశ పట్టింది. వైసీపీ హయాంలో అధ్వానంగా తయారైన రోడ్లపై జనం నరకం చూశారు. కూటమి ప్రభుత్వం రావడంతో ఒక్కొక్క రోడ్డును అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులకు పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడంతో పనులు వేగం పుంజుకున్నాయి. ప్రజల కష్టాలు తీరనున్నాయి.

ఏలూరు సిటీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):ఏలూరు జిల్లాలో గ్రామీణ రహదారులకు పూర్వ వైభవం రానుంది. అధ్వాన్నంగా తయారైన రోడ్ల పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.92.72 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో 51 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గత ప్రభుత్వ హ యాంలో గ్రామీణ రహదారులను పట్టించుకోలేదు. కూట మి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలుత గ్రామీణ ప్రాంతా ల్లో అంతర్గత రహదారులపై దృష్టి సారించి సీసీ రోడ్లను వేసింది. అయితే పంచాయతీరాజ్ రహదారులు గోతులమయంలా మారి, నడిచేందుకు వీలు లేకుండా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించింది. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్ల పునఃనిర్మాణంపై దృష్టి సారించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ఎస్‌పీ) కింద ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డివిజ న్లలో 167.735 కిలోమీటర్లు మేర 51 పనులకు రూ.92.72 కోట్లు కేటా యించారు. త్వరలో టెండర్ ప్రక్రియ నిర్వహించి పనులు చేపట్టనున్నారు. ఈ రహదారుల పునఃనిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజల కష్టాలు తీరనున్నాయి.

చింతలపూడికి రూ.52.46 కోట్లు

జంగారెడ్డిగూడెం రూరల్/కామవరపుకోట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):చింతలపూడి నియోజకవర్గంలో పాడైన రహదారులకు మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణాలకు పం చాయతీరాజ్, ఆర్అండ్‌బీ, జెడ్పీ నిధులు రూ.52.46 కోట్లు మంజూరయ్యాయి. పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వీటిలో పంచాయతీరాజ్‌కు రూ.22.55 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.24.91 కోట్లు, జెడ్పీ నిధులు రూ.5 కోట్లు వున్నాయి. కామవరపుకోట-యడవల్లి రహదారికి రూ.4 కోట్లు, జీలకర్రగూడెం-కామవరపుకోట వయా అంకాలంపాడుకు రూ.7.70 కోట్లు, లింగపాలెం-టిసిహెచ్ఆర్‌పాలెంకు రూ. 3.80 కోట్లు, అయ్యప్పరాజుగూడెంకు రూ.55 లక్షలు, చిం తలపూడి-కామవరపుకోటకు రూ.1.80 కోట్లు, చింతలపూ డి-రావికంపాడు వయా టి.నరసాపురం రోడ్డు రూ.1.57 కోట్లు, చింతలపూడి-గురుపట్లగూడెం రూ.3.80 కోట్లు, దేవు లపల్లి-లక్కవరం రూ.70 లక్షలు, ఏలూరు నుంచి జంగా రెడ్డిగూడెం వరకు అక్కడక్కడ ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.10.27 కోట్లు మంజూరయ్యాయి. శ్రీనివాసపురం రోడ్డుకు జెడ్పీ నిధులు రూ.80 లక్షలు, అక్కంపేటకు రూ.50 లక్షలతోపాటు మరో రూ.3.50 కోట్లతో రోడ్ల నిర్మాణాలు జరగనున్నాయి.

శరవేగంగా మరమ్మతులు

ఏలూరు-జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిలోని కామ వరపుకోట - తడికలపూడి ప్రధాన రహదారిలో అధ్వానం గా వున్న పలురోడ్ల పనులు మొదలయ్యాయి. పుట్లగట్ల గూడెం-రావికంపాడు మధ్య రెండు కిలోమీటర్లు, కామవర పుకోట సబ్ స్టేషన్ నుంచి కిలారు ఫామ్స్ మధ్య మరో రెండు కిలోమీటర్లు, తడికలపూడి పరిధిలో మరో రెండు కిలోమీటర్లు మొత్తం ఆరు కిలోమీటర్ల మేర రహదారి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 2022 ఎండీబీ వర్క్సులో భాగంగా గతంలో జరగాల్సిన పనులు ఆగిపో యాయి. ఇప్పుడు వాటిని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, ఎంపీ పుట్టా మహేష్ చొరవ తీసుకుని అధికారులతో సమీ క్షలు నిర్వహించి పనులను వేగవంతం చేశారు. జనవరి ఒకటో తేదీకి ఈ ఆరు కిలోమీటర్ల రోడ్డు ముస్తాబు చేసి ప్రారంభించాలని చర్యలు తీసుకున్నారు.

ఆర్అండ్‌బీ రహదారుల మరమ్మతులకు రూ.కోటీ 80 లక్షలు విడుదల

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):


జిల్లాలో వరుస తుఫాన్లు, వరదలతో ఆర్అండ్‌బీ రోడ్లన్నీ గోతులమయంగా మారాయి. ఇటీవల ప్రజల నుంచి వ్యతిరే కత పెరిగింది. ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశా రు. ఇటీవల ఎంపీ మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన దిశ సమా వేశంలోను, ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన డీఆర్‌సీలోను కీలక చర్చ సాగింది. ఆ తర్వాత రోడ్ల అభివృద్ధికి శాశ్వత ప్రతిపాదనలతో అంచనాలు సిద్ధం చేయా లని నిర్ణయించారు. ఇటీవల ఉంగుటూరులో పర్యటించిన సీఎం చంద్రబాబు సైతం జనవరి నాటికి రోడ్లపై ఏర్పడిన గుంతల చింత తీరుస్తామని, తర్వాత మెరుగైన రోడ్లగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రోడ్లు, భవనాల శాఖ ఇంజ నీర్లు గుంతలు పూడ్చే దిశగా శరవేగంగా పనులు చేపడుతున్నారు. జిల్లాలోని 90 కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్లకు గాను 60 కిలోమీటర్లు ధ్వంసమయ్యాయి. వీటి మర మ్మతులకు మెయింటెనెన్స్ గ్రాంట్ కింద కిలో మీటరుకు రూ.20 వేలు చొప్పున వెచ్చిస్తారు. జిల్లావ్యాప్తంగా అన్ని రహదా రులు మరమ్మతులు చేసి ఫిబ్రవరి నాటికి కొలిక్కి తీసుకు వచ్చేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. జిల్లాలో ప్రతీ రోడ్డు అభివృద్ధికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీ మహేశ్ ఆదేశించారు. ఆర్అండ్‌బీ శాఖ ఇటీవల సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసింది. శాశ్వత ప్రాతిపదికగా రోడ్లు వేయాలంటే రూ.227.34 కోట్లు అవస రం. రాష్ట్ర హైవే 373 కిలోమీటర్లలో 162 కిలోమీటర్లకు రూ. 58.15 కోట్లు, మెటల్ రోడ్లు 709 కిలోమీటర్లలో 361 కిలో మీటర్లకు రూ.169.19 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశా రు. నిధుల సాధనకు ఆయన భరోసా ఇచ్చారు.



ఏలూరు పంపుల చెరువు రోడ్డుపై పడిన గుంతలకు మరమ్మతులు

రూ.5.5 కోట్లతో రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

వేలేరుపాడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):వేలేరుపాడు మండలంలో అధ్వానంగా వున్న ఆర్అండ్‌బీ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5.5 కోట్లు మంజూరుచేసింది. రెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో మేడేపల్లి-వేలేరుపాడు, రెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు-రుద్రమ్మకోట, వేలేరుపాడు-కోయిదా టేకూరు, వేలేరుపాడు-రుద్రమ్మకోట రహదారులను పునఃనిర్మిస్తారు. త్వరలోనే టెండర్లు ఖరారు చేసి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



బుట్టాయగూడెం-జంగారెడ్డిగూడెం రోడ్డుకు మోక్షం

బుట్టాయగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):మన్యం వాసులను నాలుగు నెలలకు పైగా ముప్పుతిప్పలు పెడు తూ.. మూడు చెరువుల నీళ్లు తాగిస్తూ.. ప్రయాణికులకు, వాహనదారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తూ.. వారిని ప్రమాదాల్లోకి నెట్టేసి.. ఆసుపత్రుల పాలు చేసిన బుట్టాయ గూడెం - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ రెండు ప్రాంతాల మధ్య 5.68 కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.4.50 కోట్లు విడుదలయ్యాయి. గతంలో వేసిన బీటీ రోడ్డు పూర్తిగా పాడవడంతో నాలుగు నెలల క్రితం రోడ్డు ను పూర్తిగా తవ్వి గ్రావెల్ రజను వేసి చదును చేసి వదిలే శారు. నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగలేదు. వర్షాలు ప్రారంభం కావడంతో చదును చేసిన రోడ్డు పూర్తిగా గోతులతో నిండిపోయింది. వర్షాలు తగ్గడంతో రోడ్డంతా దుమ్ముమయంగా మారింది. ప్రజలు, వాహనదా రులు నానా అవస్థలు పడ్డారు. రోడ్డు దుస్థితిపై అధికారు లు, పాలకుల తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. అందుకే రోడ్డు పాడైనా, ప్రమాదాలు జరుగున్నా తప్పని పరిస్థితు ల్లో ప్రయాణాలు చేసేవారు. నిధులు విడుదలైనా పనులు నిలిచిపోవడానికి అనేక కారణాలున్నా కాంట్రాక్టరు వర్షాకా లం కావడంతో పనుల్లో జాప్యం జరిగినట్లు చెబుతున్నారు. చివరకు ప్రభుత్వం హెచ్చరికతో, కలెక్టర్ ఆగ్రహంతో నేత ల చొరవతో సోమవారం రాత్రి నుంచి పనులు ప్రారంభ మయ్యాయి. పైదావారిగూడెం కాలనీ నుంచి మర్లగూడెం అడవి వరకు ఒకపక్క రోడ్డు పనులు పూర్తయ్యాయి. మరో పక్క వారంలో పూర్తి చేయనున్నట్టు ఇన్‌చార్జ్ పీఆర్ ఏఈ ప్రకాశ్ తెలిపారు. పనులు ప్రారంభం కావడంతో మన్యం వాసులు హమ్మయ్యా అంటూ ఊపిరి పీల్చుకున్నారు.





జంగారెడ్డిగూడెం-ఏలూరు ప్రధాన రహదారి, కామవరపుకోట-తడికలపూడి రోడ్డు పనులు



వేలేరుపాడులో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

15 రోజుల్లోనే అర్జీలకు పరిష్కారం

జనవాణిలో ఎమ్మెల్యే బాలరాజు


వేలేరుపాడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):ప్రజా సమ స్యల పరిష్కార వేదిక జనవాణిలో వచ్చిన అర్జీలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో అధిక భాగం పోలవరం పరిహా రాలపైనే వచ్చాయి. ఎర్రబోరు, నడిమి గొమ్ము కాలనీ, తాటుకూరుగొమ్ము కాలనీ, సుద్ధగుంపు గ్రామాలు 41.15 కాంటూరులో ఉన్నప్పటికి పరిహారాల చెల్లింపులు మా త్రం 45వ కాంటూరులో చేర్చారు. ఈ కారణంగా ఆర్ అండ్ఆర్ ఇంటి విలువల చెల్లింపులు నిలిపి వేయడంపై ఈ నాలుగు గ్రామాల ప్రజలు తమకు న్యాయం చేయా లని అభ్యర్థించారు. పెద వాగు ప్రాజెక్టును మరమ్మతు లు చేయించి సాగు నీటి ఇబ్బందులు పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి ఎస్‌కే.గౌస్ ఎమ్మెల్యేకు దరఖాస్తు అందజేశారు. నియోజకవర్గాన్ని పోల వరం జిల్లాలో కలిపేలా చర్యలు తీసు కోవాలని గిరిజన సంఘాలు కోరాయి. మొత్తం 500 దరఖాస్తులు వచ్చాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలపై వచ్చిన ప్రతీ అభ్యర్థనను ఆన్‌లైన్‌లో నమోదు చేసి తక్షణ చర్యలకు ఆదేశిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు నిర్వహించిన జనవాణిలో 4300 దరఖాస్తులు రాగా నాలుగు వేల సమస్యలకు పరిష్కారం చూపించామని తెలిపారు. ఎంపీడీవో ఎం.శ్రీహరి, గడ్డమనుగు రవికుమార్, గణేశుల ఆదినారాయణ, మోహన్‌దొర, సుధాకర్, తులసి, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

వైసీపీలో పదవుల పందేరం

రండి బాబూ రండి

కైకలూరులో అత్యధికం.. పిలిచి మరీ..
చాలా చోట్ల కనిపించని లీడర్.. క్యాడర్
పసలేని కోటి సంతకాల సేకరణ.. స్పందన నిల్
నూజివీడులో గప్‌చుప్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి):



'రండి బాబూ రండీ.. మీకు ఏ పదవి కావాలంటే ఆ పదవి సిద్ధం' అంటూ వైసీపీ పార్టీలో పదవుల పందేరానికి తెర తీసింది. నైరాశ్యంలో కొట్టుమిట్టా డుతున్న పార్టీని బతికించేందుకు అధిష్ఠానం గడిచిన ఆరు నెలలుగా పెద్ద ఎత్తున పదవులను ప్రకటిస్తోంది. వీరిని దగ్గరికి తీసుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వాడుకోవాలని చూస్తోంది. చాలా నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలకు పొసగడం లేదు. అంతర్గత కుమ్ములాటలు బయట పడుతున్నాయి. దెందులూరు నియోజక వర్గంలో వైసీపీ జెడ్పీటీసీలకు సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వకపోవడంతో ఇద్దరు జెడ్పీటీసీలు పార్టీకి దూరంగా ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవులన్నింటికి దూరం పెట్టి ప్రతిపక్షంలో పార్టీ పదవులతో ప్రయత్నాలను చేస్తోందన్న విమర్శలున్నాయి.

కైకలూరులో 1,200 పదవులు

సైలెంట్ అయిన ఓ మోస్తరు నాయకులు, కార్యకర్తలను పిలిచి వైసీపీ అనుబంధ సం ఘాలు, పార్టీలోని ఇతర పదవులను కట్ట బెట్టడం చర్చనీయాంశమైంది. అధికారంలో ఉన్నప్పుడు కొందరు నేతలే రాజ్యమేలారు. అప్పుడు పట్టించుకోలేదు. ఇప్పుడు మా గోడు పట్టించుకోకుండా పదవులు ఇవ్వడం వల్ల ఉప యోగమేమిటన్న చర్చ సాగుతోంది. ఇటీవల జిల్లా నుంచి మండలస్థాయి వరకు అనుబంధ సంఘాల్లో కేటాయించిన పదవుల్లో సింహభా గం కైకలూరు నియోజకవర్గంలో జిల్లా అధ్యక్ష పదవిలో వున్న దూలం నాగేశ్వరరావు ప్రాంతం లో 1200కు పైగా పదవులు ఇచ్చినట్లు చర్చ సాగుతోంది. ఆయన సామాజికవర్గం వారినే మండలాల్లో అధ్యక్షులుగానే నియ మించుకు న్నారు. పదవి కావాలని వచ్చిన వారు లేక.. బలవంతంగా అంటకట్టారు. ఈయన కూడా కైకలూరుపైనే దృష్టి పెట్టారు. జిల్లా అంతటా కలుపుకుని వెళ్లలేకపోతున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి.

క్యాడర్ బలహీనం

వైసీపీలో క్యాడర్ బలహీనం కావడంతో నాయకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జిల్లా కేంద్రం మొదలుకుని అన్ని నియోజకవర్గాల్లో క్యాడర్ చాలా వరకు జారుకుంది. కూటమితో జత కట్టిన వారు కొందరైతే.. పాత విధ్వంసాలు, ఘర్షణలతో అరాచకం సృష్టించిన నేతలంతా తెర వెనక్కి వెళ్లిపోయారు. గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల పనులు చేసి బిల్లులు రాబట్టలేక మాజీ ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. ఏదో మొక్కుబడిగా కోటి సంతకాల సేకరణప్పుడే బయటకొచ్చారు. విదేశాల్లో చాలా కాలం గడిపి ఇటీవల (మిగతా 8వ పేజీలో)



ఫిట్‌నెస్ భారం

- రవాణా శాఖ నుంచి తప్పించిన కేంద్రం
- ఏటీఎస్ కేంద్రాల్లో ఇక తనిఖీలు
- జిల్లాలో అందుబాటులో లేని కేంద్రం
- ఇతర జిల్లాలకు వెళ్లాల్సిందే
- మరోవైపు చార్జీలు పెంపు
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న రవాణా రంగం

జిల్లా రవాణా రంగంపై ఫిట్‌నెస్ భారం పడుతోంది. ఇప్పటిదాకా రవాణా శాఖ అధికారులు తమ పరిధిలోని వాహనాలను తనిఖీ చేసి ఫిట్‌నెస్ (ఎఫ్‌సీ) ధ్రువీకరించేవారు. కేంద్ర ప్రభుత్వం ఏటీఎస్ కేంద్రాల ద్వారా ఫిట్‌నెస్ తనిఖీలు చేసి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే బాధ్యతను ఏజన్సీలకు అప్పగించింది. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అమలు చేస్తోంది. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో తరహాలో ఏటీసీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఏటీఎస్ కేంద్రాలు లేకపోవడంతో ఇకపై పొరుగు జిల్లాకు వెళ్లాల్సి ఉంటుంది. విజయవాడ, రాజమండ్రి, అమలాపురంలో ఏటీఎస్ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో పాలకోడేరు మండలం కోరుకొల్లులో ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేశారు. అక్కడ స్థలం అనుకూలంగా లేదంటూ విరమించుకున్నారు. జిల్లాలో ఇంకెక్కడా ప్రతిపాదనలు లేవు. పైగా చార్జీల భారం తట్టుకోలేకపోతున్నామని వాహనదారులు వాపోతున్నారు.

భీమవరం/తణుకు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్రం ఏటీఎస్ కేంద్రాల ద్వారానే ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు జారీచేయాలంటూ స్పష్టం చేసింది. రవాణా శాఖ అధికారులకు ఇకపై ఎటువంటి ప్రమేయం లేదు. కొన్ని రాష్ట్రాల్లో రవాణాశాఖ అధికారుల అనుమతితోనే ఏటీఎస్ కేంద్రాల్లో తనిఖీలు చేస్తున్నారు. ఏటీఎస్ కేంద్రాలకు బండి నంబర్ ఉంటే సరిపోతుంది. రవాణా శాఖ అధికారులు అలా కాదు. సదరు నంబర్ అదే వాహనానిది అవునో కాదో కూడా నిర్ధారించుకుంటారు. ఆ తర్వాత ఫిట్‌నెస్ తనిఖీలు చేస్తారు. ప్రస్తుతం ఇతర జిల్లాల్లో ఉన్న ఏటీసీ కేంద్రాల్లో కేవలం బండి నంబర్ ఆధారంగానే ఫిట్‌నెస్‌లు ధ్రువీకరిస్తున్నారు. దీనివల్ల ఎవరైనా తప్పుడు ధ్రువీకరణలు తీసుకునే అవకాశం ఉంటుందని రవాణా శాఖ అధికారులు అనుమానిస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే ఏటీఎస్ కేంద్రాలను నిర్వహించనున్నట్టు నిర్ణయం తీసుకుంది. అంటే రవాణా శాఖ ఆధ్వర్యంలోనే కేంద్రాలు నిర్వహిస్తారు. మిషనరీ ద్వారా తనిఖీలు జరిగిపోతాయి. అయితే అక్కడ ప్రభుత్వం రవాణా శాఖకే సదరు బాధ్యతలు అప్పగించింది. ఇక్కడ మాత్రం కాంట్రాక్ట్ ఏజన్సీలకు బాధ్యతలు అప్పగించారు. అయినా సరే జిల్లాలో ఏటీఎస్ కేంద్రం అందుబాటులోకి రాలేదు. అదే ఇప్పుడు రవాణా రంగానికి పెద్ద భారంగా మారుతోంది. ఇతర జిల్లాలకు వెళ్లాలంటే 50 నుంచి 100 కిలో మీటర్లు ప్రయాణం చేయాలి. అదే రోజు అక్కడ తనిఖీలు నిర్వహించకపోతే మరుసటి రోజు వరకు వేచి ఉండాలి. ఇది అదనపు భారంగా రవాణా యాజమానులు భావిస్తున్నారు.

జిల్లాలో రవాణా రంగం కీలకం

జిల్లాలో రవాణా రంగానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆక్వా ఎగుమతులు అధికంగా ఉంటాయి. మైనింగ్ రవాణా వాహనాలు ఎక్కువగానే ఉన్నాయి. ఆటో రవాణా రంగంపైనా వేలాది మంది జీవనం సాగిస్తున్నారు. మొత్తంపైన అన్ని రకాల వాహనాలు జిల్లాలో 40వేల వరకు ఉన్నాయి. ప్రతిఏటా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు పొందాలి. దానికోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఏటీఎస్ కేంద్రాల్లో జారీ అయినా సర్టిఫికెట్‌లపై రవాణా శాఖ అధికారులు అభ్యంతరాలు తెలుపుతున్న సందర్భాలుంటున్నాయి. ఇతర జిల్లాలో దాదాపు 60వేల వరకు ఇటువంటి అభ్యంతరాలున్నాయంటూ అధికారులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం సక్రమంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు జారీ చేయాలన్న ఉద్దేశంతో ఏటీఎస్ కేంద్రాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కొన్ని రాష్ట్రాలు రవాణా శాఖ కనుసన్నల్లోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నాయి. రవాణా అధికారులు జోక్యం ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి, ఇక్కడ పూర్తిగా ఏజన్సీలకు బాధ్యతలు అప్పగించారు. అయినా సరే జిల్లాలో అందుబాటులో ఉంటే రవాణా యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. కానీ ఇతర జిల్లాలకు వెళ్లాల్సి రావడంతోనే ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఘొల్లు మంటున్నారు.

చార్జీల భారం

ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ల కోసం ఇతర ప్రాంతాలు వెళ్లాల్సి రావడం ఒక ఎత్తయితే ఇటీవల కేంద్రం చార్జీలను పెంచింది. గతంలో ఫిట్‌నెస్ చార్జీలు రూ.900 నుంచి 1400 వరకు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం చార్జీలు రూ.2,300 నుంచి 33వేలకు పెరగడంతో వాహనదారులకు ఆర్థిక భారమైంది.



నరేంద్ర సెంటర్‌లో ధర్నా చేస్తున్న రవాణా రంగ కార్మికులు

రవాణా రంగ సమస్యలు పరిష్కరించాలి

తణుకు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రవాణా రంగంలో వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముందుకు రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద జేఏసీ కార్యాలయం నుంచి పలు యూనియన్‌ల ప్రతినిధులు ర్యాలీగా నరేంద్ర సెంటర్ వరకు విచ్చేశారు. అక్కడ ధర్నా నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్, ఎంవిఐ కార్యాలయాలు వద్ద నిరసన తెలిపారు.

చలానా ధరలు తగ్గించాలి



వాహనాల ఫిట్‌నెస్ సమయంలో వెళ్ళినపుడు చెల్లించే చలానా ధరలు తగ్గించాలి. పెంచిన చలానా ధరలు వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అందువల్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వాహనదారులకు అనుకూల నిర్ణయం తీసుకోవాలి.

- శీలం శ్రీనివాసరావు, జేఏసీ నాయకుడు

రాయితీలు వర్తింపజేయాలి



ప్రభుత్వం సొంత వాహనదారులకు ఇచ్చే రాయితీలు ట్రావెల్స్‌కు వర్తింపజేయాలి. ఎక్కువ మంది సొంతంగా రిజిస్టర్ చేయించి ట్రావెల్స్ నడుపుతున్నారు. నిజాయితీగా ట్రావెల్ బోర్డు పెట్టిన మాకు భారీగా పన్నులు చెల్లిస్తున్నాం. అందువల్ల పన్ను విధానంలో వ్యత్యాసం తగ్గించాలి.

- పేపకాయల సత్యనారాయణ, జేఏసీ నాయకుడు

ఏటీఎస్ విధానం వద్దు



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏటీఎస్ విధానాన్ని తక్షణం ఉపసంహరించు కోవాలి. ఈ విధానంతో ఇబ్బందులు ఉన్నాయి. పాత విధానంలోనే ఫిట్‌నెస్ పరీక్షలు రవాణా కార్యాలయ ంలోనే చేయాలి

- రావి కృష్ణారావు, జేఏసీ నాయకుడు

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో నాగబాబుకు పతకాలు



భీమవరం టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియంలో ఈ నెల 7న జరిగిన 7వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మలేరియా విభాగంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారిగా పనిచేస్తున్న యాతం నాగబాబు పలు పతకాలను సాధించారు. 22 రాష్ట్రాల నుంచి 1254 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో నాగబాబు 1500 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం దక్కించుకుని రజిత పతకం అందుకున్నారు. 800 మీటర్లు పరుగులో తృతీయ స్థానం దక్కించుకుని కాంస్య పతకం, 400 మీటర్లు పరుగులో తృతీయ స్థానంతో కాంస్య పతకం దక్కించుకున్నారు. 2013 నుండి ఇప్పటి వరకు జరిగిన వివిధ జాతీయ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ పరుగు పందెంలో 100, 200, 400 800, 1500 మీటర్ల రిలే వివిధ విభాగాల్లో పాల్గొని ఇప్పటి వరకు మొత్తం 68పతకాలు సాధించారు.



ఫ్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న అనిల్ కుమార్

విద్యార్థులకు ఏఐ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తా

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 9.(ఆంధ్రజ్యోతి):జిల్లాలో విద్యార్థులకు మెరుగైన సాంకేతికత అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తానని ప్రవాసాంధుడు, స్టిక్‌బుక్ సీఈవో జూపల్లి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. పెంటపాడు పోస్ట్‌బేసిక్ స్కూల్‌లో విద్యార్థులకు ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయడంతోపాటు గురుసత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ పాల్గొని ప్రవాసాంధ్రుడు అనిల్‌ను అభినందించారు. అనంతరం డీఈవో నారాయణ, పోస్ట్‌బేసిక్ స్కూల్ హెచ్ఎం రాజేష్, డీవైఈవో రామాంజనేయులు, ఏపీ ఫ్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాస్ తదితరులను సత్కరించారు.

జిల్లా సైన్స్ ఫెయిర్‌కు తేతలి విద్యార్థుల ఎంపిక



జిల్లా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థినీలతో గైడ్ టీచర్ గోపాల్‌రెడ్డి

తణుకు రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తణుకు మండల స్థాయిలో నిర్వహించిన విజ్ఞా వైజ్ఞానిక ప్రదర్శనలో తేతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'ఆపరేషన్ గోదావరి' అనే సైన్స్ ప్రదర్శన జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కేఎస్‌వీవీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం తణుకులోని బాలుర ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బీఎం గోపాల రెడ్డి మార్గదర్శకత్వంలో విద్యార్థులు మధ్యాహ్నపు సంధ్య, జొన్నాడ దివ్యలు రూపొందించి ప్రదర్శించిన 'ఆపరేషన్ గోదావరి' ప్రదర్శన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను, గైడ్ టీచర్‌ను డీవైఈవో డీ మురళీ సత్యనారాయణ, హెచ్ఎం ప్రసాద్ తదితరులు అభినందించారు

ఏపీ నిట్ ఆచార్యులకు అవార్డులు



నిట్‌లో అవార్డులు అందుకున్నవారిని సన్మానిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):ఏపీ నిట్‌లో సేవలందిస్తున్న ఇద్దరు ఆచార్యులతోపాటు ఒక విద్యార్థినికి అవార్డులు వరించాయి. ఆయా అవార్డులను వేర్వేరుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో వీరు అందుకున్నారు. సంస్థలోని మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యులు డాక్టర్ రఫీ మొహ్మద్ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టూట్ మెటల్స్ (ఐఐఎం)నిర్వాహకుల నుంచి బెస్ట్ స్టూడెంట్స్ అఫ్లియేట్ చాప్టర్ అవార్డును, ఇదే విభాగానికి చెందిన విద్యార్థిని జయస్మితాకే ప్రతాప్ బెస్ట్ స్టూడెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ మెటల్ నిర్వాహకులు ఈనెల 4 నుంచి 6వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 79వ వార్షిక సాంకేతిక సమావేశంలో ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటీ హైదరాబాద్ డైరక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బిఎస్‌మూర్తి, ఐఎంఎం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కమల్ కపూర్, మిదాని చైర్మన్ డాక్టర్ ఎస్‌వీఎస్ నారాయణమూర్తి చేతులు మీదుగా పురస్కారాలను అందుకున్నారు. స్టూడెంటట్స్ చాప్టర్ యాక్టివిటీస్‌లో దేశంలోనే అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు డాక్టర్ రఫీ మోహమ్మద్‌కు వరించింది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గుగులోతు సంతోష్‌కుమార్ చంద్రదీప్‌కు సోలార్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీడీఎస్‌ఆర్‌ఐ) భారత రత్న ఎంఎస్‌స్వామినాథన్ గ్రీన్ ఎక్సలెన్స్ అవార్డును తెలంగాణా గవర్నర్ జిష్ణువేవ్‌వర్మ చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఏపీ నిట్ అధికారులు అభినందించారు.

కర్రసాములో భగత్ సామ్రాట్ ప్రతిభ



దెందులూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : దేశవాళీ క్రీడ అయిన కర్రసాములో ఏపీ కుర్రాడు గోల్డ్‌మెడల్ సాధించాడు. దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని వేగవరం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ మోర్ల రాంబాబు కుమారుడు భగత్ సామ్రాట్ గుంటూరు జిల్లాలో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో ఏపీ సౌత్ జోన్ సేలాంబం ఛాంఫియన్‌షిప్ 2025 సాధించాడు. ఈ సందర్భంగా భగత్ సామ్రాట్‌కు గోల్డ్‌మెడల్ ను అందుకున్నాడని ఏపీ కర్రసాము కోచ్ వెంకన్న తెలిపారు

కరాటేలో సుహాస్ ప్రతిభ



ఏలూరు రూరల్, డిసెంబరు 8, (ఆంధ్రజ్యోతి):స్థానిక అమలోద్భవి పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న లక్కపాము సుహాస్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చుతున్నాడు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో జరిగిన అటల్‌జి ఆంధ్రప్రదేశ్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని రజిత పతకం సాధించాడు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ క్లారా, పీఈటి రెడ్డి, ఉపాధ్యాయుని లక్ష్మీ, కోచ్ దామిని తదితరులు అభినందించారు.

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందిద్దాం



ఉద్యాన వర్శిటీతో ఎంవోయు.. తూర్పు గోదావరి కలెక్టర్ కీర్తి, ఉద్యాన అధికారులు

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉద్యాన పంటల్లో సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరవేసేలా చర్యలు చేపట్టేందుకు సంయుక్త ఒప్పందాలు దోహదపడతాయని తూర్పు గోదావరి కలెక్టర్ చేకూరి కీర్తి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజమండ్రికి చెందిన రతన్ టాటాఇన్నోవేషన్ హబ్‌లు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కోసం చేపట్టిన ఎంవోయు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి మాట్లాడుతూ ఉద్యాన ఉత్పత్తులను వాణిజ్యపరంగా ఉత్పత్తి పెంచేందుకు, వినియోగదారులకు తక్కువ ధరకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ దిశగా తూర్పుగోదావరి ఉద్యానపరంగా అభివృద్ధి చెందెందుకు ఎక్కువ అవకాశం ఉందని పేర్కొన్నారు. రెండు సంస్థల మధ్య ఈ అవగాహన ఒప్పందం ఉద్యాన రంగం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, డైరెక్టర్ ధనుంజయరావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు,

కరాటేలో మెరిసిన మోగల్లు విద్యార్థి



పాలకోడేరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కాకినాడ జిల్లా అనపర్తిలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 కరాటే పోటీల్లో పాలకోడేరు మండలం మోగల్లు ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఆర్.వేణు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కె.సూర్య తెలిపారు. బహుమతి సాధించిన విద్యార్థిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.త్రినాథ్ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



వేల్పూరులో వరి పనల నుంచి కంకులను వేరు చేస్తున్న రైతులు.. కంకులను జడలుగా అల్లుతున్న రైతులు

ప్రకృతి నేస్తాలు.. పక్షులు!

ప్రకృతి అందాలు పక్షులు. ప్రతి రోజు మన చుట్టూ తిరుగుతూ కిలకిలరావాలతో అలరిస్తుంటాయి. అలాంటి పక్షులకు నేడు కూడు, గూడు కరువైంది. పట్టణీకరణ నేపథ్యంలో పక్షుల ఆవాసాలకు ప్రమాదం ఏర్పడింది. ఇలాంటి తరుణంలో పక్షుల ప్రేమికులు వాటి రక్షణకు చర్యలు తీసుకుంటుండటం అభినందనీయం. రైతులు కూడా తమ వంతుగా పక్షులు బ్రతకడానికి కృషి చేస్తున్నారు. ఇళ్లు, దేవాలయాలు తదితర ప్రాంతాల్లో పక్షులకు గూళ్లు ఆహారం అందించే ఏర్పాట్లు చేస్తుండటం అక్కడక్కడా మనం చూస్తుంటాం.



అల్లిన వరి కంకులు

- ఆహారం అందించడానికి వరి కంకుల కుచ్చులు
- తయారీలో కళాత్మకం, ఆకర్షణీయం
- వేల్పూరులో పక్షి ప్రేమిక రైతులు

తణుకు రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):మన పూర్వీకుల కాలం నుంచి గ్రామీణ ప్రాంతాల రైతులు తమ మొదటి వరి పంట కంకుళ్ల పక్షులకు ఆహారంగా పెద్ద మండువా లోగిళ్లు, దేవాయాల వద్ద, సత్రా ల వద్ద వేలాడదీయడం ఆనవాయితీ వుండేది. అయితే కాల క్రమంలో జీవన విధానంలో వచ్చిన మార్పులు కారణంగా వరి కంకుల కుచ్చులను తయారు చేసే కళ తగ్గిపోవడంతో చాలా వరకు తగ్గిపోయింది. ప్రస్తుతం అక్కడక్కడ కొన్ని గ్రామాల్లోని పాత తరం రైతులు ఇంకా శ్రద్ధ వహించి వరి కంకులను కుచ్చులుగా తయారు చేస్తున్నారు. తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో రైతులు వినాయకుని గుడి వద్ద సార్వా పంటకు సంబంధించిన వరి పనలను సేకరించి వాటిని శుభ్రం చేసి జడలుగా అల్లిన జడలను కుచ్చులుగా తయారు చేసి వాటిని దేవాలయాల వద్ద పిచ్చుకలు వచ్చి తినేలా వేలాడదీస్తున్నారు. వరి కంకులను ఒక జడలా అల్లడం ఒక కళగా వుంటుంది. అలా జడగా అల్లిన వరి కంకుల జడలను ఒక కుచ్చులా అమర్చడం అనేది ఒక కళాత్మకమైనది. దీనిని గ్రామీణ రైతులు ఎంతో నైపుణ్యంతో, నేర్పుతో తయారు చేస్తారు.

తడికలపూడిలో చెరువుల ఆక్రమణ



చెరువుగట్లు ఆక్రమించారని రైతులు చెబుతున్న ఇళ్లు

పీజీఆర్‌ఎస్‌లో ఐదుసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం.. రైతుల ఆవేదన



వినతిపత్రం అందజేసిన తడికలపూడి రైతులు

ఏలూరు రూరల్, డిసెంబరు 9, (ఆంధ్రజ్యోతి): గ్రామంలో సాగునీటి, తాగునీటి చెరువులు ఆక్రమణకు గురయ్యాయని పీజీఆర్‌ఎస్‌లోను, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం ఉండడం లేదని కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ గ్రామస్థులు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక గౌడ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు ఎం.సుందర్రావు, ఎన్.శ్రీనివాసరావు, బీవీవీ ప్రసాదరావు, ఐ.సుధాకర్‌రావు, వై.సురేష్ మాట్లాడుతూ కామవరపు కోట మండలం తడికలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొత్త చెరువు, ధర్మకోనేరు, నాగుల చెరువు, అంకాలమ్మ చెరువు, సుబ్బులకుంట, ఆక్రమణలకు గురయ్యారని పేర్కొన్నారు. కొత్త చెరువు చుట్టూ కొందరు రైతులు ఆక్రమించుకొని ధర్మకోనేరు చెరువుగట్టు నుంచి దళిత కాలనీ మీదుగా పొలాల్లోకి వెళ్ళేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఇళ్లు కట్టేశారని నాగుల చెరువు చుట్టూ సైతం ఇళ్లు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ప్రతి చెరువు చుట్టూ ఆక్రమణలకు గురయ్యారని పీజీఆర్‌ఎస్‌లో ఇప్పటికే ఐదుసార్లు ఫిర్యాదు చేసినా ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ మొర ఎవరు ఆలకించడం లేదని ఫలితంగా గ్రామస్థులు తీవ్ర ఇక్కట్లు పాలవుతున్నారని ఆరోపించారు. పీజీఆర్‌ఎస్‌లో అర్జీ స్వీకరిస్తున్నారే తప్ప స్పందించడం లేదని ఐదు చెరువులు కూడా సర్వే చేయించి సరిహద్దులు నిర్ధారించాలని తక్షణం ఆక్రమణ తొలగించాలంటూ విజ్ఞప్తి చేశారు.

మద్ది ఆంజనేయస్వామికి భక్తుల తాకిడి



అలంకరణలో ఆంజనేయ స్వామి

జంగారెడ్డిగూడెం రూరల్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామిని మంగళవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారికి అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు, 108 ప్రదక్షిణలతో మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తులు 2295 మందికి దేవస్థాన నిత్యాన్నదాన సత్రంలో అన్న ప్రసాదాలను అందజేశారు. మంగళవారం ఒక్కరోజే ఆలయానికి వివిధ సేవల రూపంలో రూ.2,20,160 ఆదాయం లభించినట్టు ఈవో చందన తెలిపారు.



తూర్పువీధిలో గంగానమ్మకు సారె సమర్పిస్తున్న భక్తులు

కోలాహలంగా జాతర

ఏలూరు కార్పొరేషన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):స్థానిక తూర్పు వీధిలోని గంగానమ్మ ఆలయంలో జరుగుతున్న జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం తూర్పువీధికి చెందిన భక్తులు 101 మంది మేళ తాళాలు, బాజాభజంత్రీలు, వివిధ రకాల పదార్థాలు, పండ్లు, పుష్పాలతో ర్యాలీగా ప్రదర్శన జరిపి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ సందర్భంగా మేడల్లో ఉన్న అమ్మవారిని జాతర కమిటీ అధ్యక్షులు వంకినేని భానుప్రకాష్, జిల్లెళ్ళమూడి నరసింహారావు, మాజీ కార్పొరేటర్ మారం హనుమంతరావు మిత్రబృందం దర్శించుకుని పసుపు, కుంకుమలతో అర్చనలు జరిపి గీతాలను ఆలపించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జాతీయ స్విమ్మింగ్‌కు హోఖిల్ ఎంపిక



హోఖిల్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

ఏలూరు,డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):స్థానిక అగ్రహారంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్‌కే హోఖిల్ జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. త్వరలో జరిగే జాతీయ పోటీల్లో బరిలో దిగనున్నాడు. ఈ సందర్భంగా ఆదిత్య సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ వి.సుభాష్‌లు హోఖిల్‌ను అభినందించారు.

శంబాలా సోషల్ ఫ్యాంటసీ సినిమా

ఏలూరు రూరల్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):హర్రర్, సోషల్ ఫ్యాంటసీ ఎలివేషన్లతో మంచి కథతో శంబాల సినిమాగా మీ ముందుకు వస్తున్నామని హీరో ఆది తెలిపారు. ఈనెల 25వ తేదీన చిత్రం విడుదల కానుంది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా శంబాల మూవీ సినీ బృందం పడమర వీధి గంగానమ్మను దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. జాతర కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. జాతర విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హీరో ఆది మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. హీరోయిన్ అర్చన, నటుడు ఇంద్రనీల్ మాట్లాడుతూ చిత్రం అఖండ విజయం సాధించాలని అమ్మవారి ఆశీస్సులు తమకు ఎప్పుడు ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.



చాట్రాయిలో మాట్లాడుతున్న డీసీ శ్రీలత

సారా విక్రయాలు వదిలేస్తే ఉపాధి

చాట్రాయి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):సారా విక్రయాలు వదిలేస్తేనవోదయం 2.0లో భాగం గా మార్పు పథకం ద్వారా గౌరవప్రదంగా జీవించటానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏలూరు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బోయపాటి శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కేవీఎస్ ప్రభుకుమార్ అన్నారు. చాట్రాయి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ గతంలో సారా తయారీ, అమ్మకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలు మానుకుని సక్రమ జీవనం సాగించే కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. వారికి ఆసక్తి ఉన్న వృత్తులకు వెలుగు, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థికాభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తామని, వీరి కుటుంబాలలో విద్యావంతులైన పిల్లలుంటే జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఆవులయ్య, డీఆర్‌డీఏ ఏపీడీ అనిత, ఏజీఎం చెన్నకేశవులు, ఎంపీడీవో రాజు, నూజివీడు, కైకలూరు ఎక్సైజ్ సీఐలు మస్తానయ్య, షేక్ రమేష్, సారా వృత్తిని మానిన వారు పాల్గొన్నారు.



తేతలి లేహం ఫుడ్ ప్యాక్టరీ వెనుక గేటు వద్ద పరిశీలిస్తున్న దృశ్యం

తేతలి లేహం ఫుడ్ ఫ్యాక్టరీ తనిఖీ

తణుకు రూరల్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తేతలిలోని లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థలో మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఫ్యాక్టరీ వ్యర్థాల కారణంగా ఆ పరిసరాల్లో దుర్వాసనతో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కొంత కాలంగా ఆందోళనలు నిర్వహించారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో సీఎం చంద్రబాబుకు బాధితుల తరపున సజ్జాపురానికి చెందిన బీజేపీ నాయకుడు రేపాక సూర్యరామారావు నేరుగా ఫిర్యాదు చేయడంతో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మంగళవారం సంస్థలో తనిఖీలు నిర్వహించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎన్. వెంకటరమణ ఫిర్యాదుదారుతో కలసి సంస్థ వెనుక వైపు పొలాలు, గేటు ప్రాంతాన్ని పరిశీలించారు. కాలుష్య నియంత్రణ అధికారి వెంకట రమణ మాట్లాడుతూ సంస్థ యాజమాన్యానికి 15 రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలని గడువిచ్చినట్టు తెలిపారు.

రాయగడ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు

ఏలూరు క్రైం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):గుంటూరు నుంచి రాయగడ వెళ్లే నంబరు 17243, రాయగడ నుంచి గుంటూరు వెళ్లే నంబరు 17244 రైళ్ళకు ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా అదనపు బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ అధికారులు వెల్లడించారు. ఈ రైల్‌లో ఇప్పటి వరకూ 20 బోగీలు ఉండగా అదనంగా మరో నాలుగు బోగీలను శాశ్వతంగా ఆ రైళ్ళకు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ సెకండ్ క్లాస్ ఏసీ ఆ రైల్‌లో లేదు. ఇప్పుడు ఒక బోగీని ఏర్పాటు చేశారు. త్రీ టైర్ ఏసీలు మూడు ఉన్నాయి. స్లీపర్ క్లాస్ కోచ్‌లు 12 ఉండగా అదనంగా మరో రెండు కోచ్‌లు ఏర్పాటు చేశారు. జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు రెండు ఉండగా అదనంగా మరో రెండు బోగీలను ఏర్పాటు చేశారు. ఎస్ఎల్ఆర్ (సీటింగ్ కమ్ లగేజ్ ర్యాక్) బోగీలు రెండు ఉన్నాయి. అదనంగా మొత్తం నాలుగు బోగీలను పెంచారు.

ఆక్రమణలో ఉన్న దేవస్థానం భూమి స్వాధీనం



దేవస్థానం భూమిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న అధికారులు

దెందులూరు, డిసెం బరు 9 (ఆంధ్రజ్యోతి): శ్రీరామవరంలో ఆక్రమణదారుల చేతుల్లో ఉన్న దేవస్థానం భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నా రు. గ్రామంలో సీతా రామ స్వామి దేవ స్థానానికి చెందిన భూమి ఆర్ఎస్ నెంబరు 171, 172 సర్వే నెంబరులో ఉన్న 5 ఎకరాల 75 సెంట్ల భూమి 60 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన దాత కామిరెడ్డి దేవస్థానానికి 5 ఎకరాల 75 సెంట్ల భూమిని దేవస్థానంతో పాటు తన వారసులకు కూడా ఉమ్మడి అధికారం ఉండే విధంగా వీలునామా రాశారు. అయితే భవిష్యత్తులో తన వారసులకు చెడు ఆలోచ నలు కలిగి దేవస్థానం భూమిని తన భూమేనని అడ్డం తిరిగితే ఆ భూమి దేవస్థానం భూమిగా మాత్రమే చెందుతుందని వీలునామ రాశారు. ఈ నేపథ్యంలో దాత వారసుడు 1987 సంవత్సరంలో తన పేరు మీద ఆన్‌లైన్ చేయించి ఇళ్ల స్థలాలకు అమ్మేందుకు పనులు ప్రారంభించారు. దీంతో అదే గ్రామానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి దీనిపై 2021 సంవత్సరం కోర్టును ఆశ్రయించారు. కోర్టు దీనిపై పూర్తిగా పరిశీలించి దేవస్థానికి చెందిన భూమిగా 2023 సంవత్సరం లో తీర్పు చెప్పింది. అయితే అప్పుడు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో వైసీపీ సానుభూతిపరుడుగా ఉండటంతో ఆ దేవస్థానం భూమిని దేవస్థానం అధికారులు స్వాధీనం చేసుకునే ధైర్యం చేయ్యలేదు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోర్టు తీర్పు అమలుకు చర్యలు తీసుకున్నారు. ఈ భూమి విలువ సుమారుగా రూ.4 కోట్ల వరకు ఉంటుంది. మంగళవారం దేవస్థానం భూమిని స్వాధీనం చేసుకున్నట్టు దేవదాయశాఖ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. శ్రీసీతారామస్వామి దేవస్థానం భూమిగా హెచ్చరిక బోర్డును అధికారులు ఏర్పాటు చేశారు.

పేకాట కేసులో పది మంది అరెస్టు

పెదపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెదపాడు మండలం వేంపాడు గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి 10 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లుగా పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపారు. పేకాటరాయుళ్లతో పాటుగా రూ.17,890 నగదు, 10 సెల్‌ఫోన్లు, 8 మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.



మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సన్మానిస్తున్న విప్ బొలిశెట్టి



బొబ్బిలి వంతెన మరమ్మతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

అభివృద్ధి పథంలో రాష్ట్రం : మంత్రి సుభాష్

తాడేపల్లిగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో భేటీ అయ్యారు. మంగళవారం విప్ నివాసంలో వీరు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐదేళ్లుగా తాడేపల్లిగూడెం అభివృద్ధికి దూరంగా ఉందని, నేడు దాతలు, ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి జరగడం అభినందనీయమన్నారు. పీ4లో భాగంగా తాడేపల్లిగూడెంలో చేపట్టిన స్విమ్మింగ్‌పూల్, ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ హైస్కూలో గ్రౌండ్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. వీటిని త్వరలో ప్రారంభిస్తారని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు.

వలవల బాబ్జితో మంత్రి భేటీ..

అనంతరం మంత్రి సుభాష్‌ను విప్ బొలిశెట్టి సన్మానించారు. అనంతరం మంత్రి రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జిని కలిశారు. కార్మిక విషయాలపై చర్చించారు. టీడీపీ నాయకుడు గొర్రెల శ్రీధర్, పట్నాల రాంపండు, గురుజు సూరిబాబు, పద్మనాభుని మురళీమోహన్ పాల్గొన్నారు.

బొబ్బిలి వంతెన పనులు వేగం కావాలి : ఎమ్మెల్యే పత్సమట్ల

గణపవరం: ఏలూరు - పశ్చిమగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న గణపవరం బొబ్బిలి వంతెన పనులు నాణ్యతగా పూర్తి చేయాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు కోరారు. గణపవరం వెంకయ్య వయ్యేరుపై ఉన్న బొబ్బిలి వంతెన శిథిలావస్థకు చేరడంతో ఎమ్మెల్యే సమకూర్చిన నిధులతో మరమ్మతులు చేపట్టారు. పనులను ఎమ్మెల్యే ధర్మరాజు మంగళవారం పరిశీలించి మాట్లాడుతూ ఈ వంతెన శిథిలమైతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో ముందస్తుగా మరమ్మతులు ప్రారంభించామని, రెండు జిల్లాలకు ఆక్వా, ధాన్యం రవాణాకు ఆవశ్యకమన్నారు. వంతెన మరమ్మతులు సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ మూరా అలంకారం, గణపవరం, నిడమర్రు జనసేన మండల అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు, నిమ్మల దొరబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సురేంద్రకుమార్ రాజు, ప్రవాసాంధ్రుడు కొనిశెట్టి గణేశ్, పురప్రముఖుడు జంపన శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శి శివరామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అభిషేక్ గౌడ

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు

ప్రగతికి సహకరించండి : జేసీ

ఏలూరు సిటీ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రగతిని సాధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎంజె అభిషేక గౌడ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం రైతు ఉత్పత్తిదారుల సంఘాల జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో కోకో, ఆయిల్‌పామ్, కొబ్బరి, మామిడి తదితర ఉత్పత్తులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని, ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లలో జిల్లా మంచి పురోగతి సాధించేలా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ కె.భీమేశ్వర్, డీసీఓ ఆరిమిల్లి శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు, నాబార్డ్ డీడీఎం అనిల్ కాంత్, ఎల్‌డీఎం నీలాద్రి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ బాషా, ఉద్యాన శాఖ డీడీ షాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆచంట ఐటీఐలో జాబ్ మేళా

ఆచంట, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరియర్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆచంటలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఐవీ సత్యనారాయణరాజు తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కియా ఇండియా, బ్లూ క్లైమేట్ లిమిటెడ్, అపోలో పార్మసి, టాటా ఎలక్ట్రానిక్స్, పవన్ సొల్యూషన్ వంటి సంస్థల్లో అవకాశాలు కల్పిస్తామని, 18 నుంచి 28 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు బుధవారం ఉదయం 10 గంటలు కల్లా హాజరుకావాలన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇంటర్వ్యూకి రెజ్యూమ్‌తో సహా హాజరు కావాలని, వివరాలకు మనోజ్ నెంబర్‌లో 63049 22617 సంప్రదించాలన్నారు.



చెక్కును అందిస్తున్న కాశీ విశ్వనాథరాజు

భవన నిర్మాణానికి రూ. 25 లక్షల విరాళం

భీమవరంటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త ఉద్దరాజు ఆనంద రాజు ఫౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజును కోరగా రూ. 25 లక్షల విరాళం ప్రకటించారని, జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు. తక్షణం రూ. 10 లక్షల చెక్కును అందించారని విశ్వనాథరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జి. జకరయ్య, జిల్లా నాయకులు శ్యామ్, సుందర్ రావు, పుల్లయ్య పాల్గొన్నారు.



మీడియాకు వివరాలు తెలుపుతున్న డ్వాక్రా గ్రూపు సభ్యులు

మరో అవినీతి బాగోతం

మరో ఆర్పీ రూ.9 లక్షలపైనే గోల్‌మాల్

ఆకివీడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):డ్వాక్రా సభ్యుల సొమ్ము స్వాహా చేసిన రిసోర్స్ పర్సన్ సుధ వ్యవహారం కొలిక్కి రాకముందే మరో ఆర్పీ మోసం బయటకు వచ్చింది. సమతానగర్‌కు చెందిన వి.హేమలత లక్షల్లో మోసం చేసిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అధికారులను ప్రశ్నించగా సుధ వ్యవహారం పూర్తి కానివ్వండి వాళ్లది కూడా చూస్తామంటున్నారు. యూనియన్ బ్యాంకులో మూడో రోజు మంగళవారం రీజనల్ అధికారులు ఖాతాలు తనిఖీలు చేస్తున్నారు. సుధ అవినీతి రూ. కోటి దాటినట్లు తెలుస్తోంది. హేమలతకు యూనియన్ బ్యాంకులో-16, ఎస్బీహెచ్‌లో-8, బరోడా బ్యాంకులో-1, ఎస్బీఐలో-2 గ్రూప్‌లు ఉన్నాయి. యూనియన్ బ్యాంకులో మేరీ గ్రూప్‌లో రూ.6.80 లక్షలు, వెన్నెల గ్రూప్‌లో రూ2.50 లక్షలు తమను మోసం చేసిందని లీడర్లు, సభ్యులు ఆరోపించారు. తనిఖీలు చేస్తే కాని పూర్తి వివరాలు తెలియవు. ఉమ్మడి జిల్లాలోని బ్యాంకుల అధికారులు డ్వాక్రా అకౌంట్లు పరిశీలిస్తున్నారు. బాధితులకు న్యాయం చేయాలని ఐద్వా సభ్యులు కోరారు.

స.హ. చట్టం కక్షిదారులకు ఉపయోగం

ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు



సదస్సులో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు

ఏలూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):సమాచార హక్కుచట్టం ద్వారా భూముల క్రయ, విక్రయాలపై సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే రిజిస్ట్రేషన్ల చేసుకోవడం మంచిదని, రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందరికీ సమాచారం అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ రిజిస్ట్రేషన్స్ జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో వివిధ వివరాలను సరిచూసుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని, ఈసీలు, ఇతర డాక్యుమెంట్లను పొందాలంటే తగినంత రుసుం చెల్లించి తమ కార్యాలయాల్లో పొందవచ్చునన్నారు. సబ్ రిజిస్ట్రార్ బి. లావణ్య, సుధాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కక్షిదారులు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ఏలూరు క్రైం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు నగరంలో రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, వారెవరైనా మితిమీరితే కఠిన చర్యలు తప్పవని ఏలూరు టౌన్ సీఐ జి.సత్యనారాయణ హెచ్చరించారు. ఏలూరు వన్‌టౌన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏలూరు నగరంలో ప్రస్తుతం జాతర జరుగుతున్న క్రమంలో ఎవరైనా కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేసేత వారిపై నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉంటే వారిపై ఉన్న షీటును తొలగించేందుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. నగరంలో ఉన్న రౌడీషీటర్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని, ఎవరైనా తోక జాడిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐలు సీహెచ్ కె.దుర్గా ప్రసాద్, వై.సుధాకర్ హాజరయ్యారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సత్యనారాయణ

కోడి పందేలపై దాడి

టి.నరసాపురం, డిసెంబరు 9, (ఆంధ్రజ్యోతి): కోడి పందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడెం గ్రామ శివార్లలో కోడిపందేలు, జూద కార్యకలాపాలు జరుగుతున్నట్టు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడి నిర్వహించి ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద రూ.9100 నగదు, మూడు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు సీజ్ చేసి వారి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

భీమడోలు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పొలంలో 10 వేల విలువైన ట్రాన్స్‌ఫార్మర్ చోరీ చేసిన ఘటనపై భీమడోలు పోలీసులు కేసు నమోదు చేశారు. భీమడోలు మండలం పోలసానపల్లి పంచాయతీ ఆంజనేయనగరం ప్రాంతంలోని రైతు యర్రమిల్లి లక్ష్మీ కామేశ్వరి పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ని గుర్తు తెలియని దుండగులు ఈనెల 7వ తేదీ రాత్రి ఎత్తుకెళ్ళిపోయారని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

భీమడోలు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భార్యను అనుమానంతో వేధింపులకు గురి చేస్తున్న భర్తపై కేసు నమోదు చేసినట్లు భీమడోలు పోలీసులు తెలిపారు. సూరప్పగూడెంకు చెందిన నిర్మల వినీలతో అశ్వారావుపేట, నారాయణపురంకు చెందిన సురేష్‌కు 15 సంవత్సరాల క్రితం వివాహం కాగా భర్త నిత్యం భార్యపై అనుమానంతో వేధింపులకు గురి చేస్తుండడంతో భార్య కొంత కాలంగా పుట్టింట్లో ఉంటుంది. వేధింపులపై భార్య భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళ మెడలో చైన్ స్నాచింగ్

మొగల్తూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):మహిళ మెడలో గుర్తుతెలియని దుండగుడు రెండు కాసుల బంగారు గొలుసు దొంగించుకుని పారిపోయాడు. మొగల్తూరు ఎస్ఐ వై.నాగలక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం కెపిపాలెం నార్త్ గ్రామానికి చెందిన పోతాబత్తుల రామలక్ష్మి ఒంటరిగా ఇంటిలో జీవిస్తుంది. సోమవారం గ్రామంలోని ఒక కొబ్బరి తోటలో పని చేస్తుండగా ఒక వ్యక్తి బైక్‌పై వచ్చి చీపుర్లు అమ్ముతారా అని అడిగి బేరమాడాడు. ఆమె చీపుర్ల కోసం వెనుకకు తిరిగే సరికి ఆమె మెడలో ఉన్న 2 కాసులు బంగారు గొలుసు లాక్కుని బైక్‌పై పరారయ్యాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగలక్ష్మి తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

దెందులూరు,డిసెంబరు 9 (ఆంధ్ర జ్యోతి): అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని పెదవేగి ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రాజశేఖర్ అన్నారు. బుధవారం మండ లంలోని సోమవరపాడు సూర్యవాటర్ ప్లాంట్ సమీపంలో వాహనదారులకు దెందులూరు ఎస్ఐ ఆర్.శివాజీతో కలిసి ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రతాపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు వేగం వద్దని ప్రాణం ముద్దని సీటు బెల్ట్ పెట్టుకోవాలని హెల్మెట్‌ను ధరించాలన్నారు. వాహన తనిఖీలలో భాగంగా సరైన వాహనాల ధ్రువ పత్రాలు కలిగి ఉండి దగ్గర ఉంచుకోవాలన్నారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ధాన్యం కొనుగోళ్లను నిత్యం పర్యవేక్షించాలి

- రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- ఆర్డీవో అంబరీష్



ఆరబెట్టిన ధాన్యం పరిశీలిస్తున్న ఆర్డీవో

ముదినేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్ళ విషయంలో అధికార్లు, రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాల ప్రకారం వ్యవహ రించాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ ఆదేశించారు. మండ లంలోని పెయ్యేరు, పెదగొన్నూరు, కొత్తపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలైన మూడు రైస్ మిల్లులు, వడాలి రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీ లించారు. ధాన్యం కొనుగోళ్ళను నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన గోనె సంచులనే ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. తేమ శాతం నిర్ధారించే మిషన్‌ను పరిశీలించి తేమ శాతాన్ని నిర్ణయించడంతో ఎటు వంటి పొరపాట్లు జరగకూడదని ఆర్డీవో తెలిపారు. రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వలను, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లింగ్ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. మద్దతు ధరను కల్పించే విషయంలో మిల్లర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. సింగరాయ పాలెం, వడాలి, పెదగొన్నూరు ఏరియాల్లో రోడ్ల వెంబడి ఆర బెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, 17 శాతం తేమ ఉండే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. తహసీల్దార్ లతీఫ్‌పాషా, మం డల ఏఓ వేణుమాధవ్, డీసీఎంఎస్ మండల ఇన్‌ఛార్జి విజయ్, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

లంక గ్రామాలకు బస్సు ఏర్పాటు చేయరూ..



నాయకర్‌కు సమస్య వివరిస్తున్న దృశ్యం

కలిదిండి, డిసెం బరు 9(ఆంధ్ర జ్యోతి): లంక గ్రామా లైన పెద లంక, పెద పుట్ల పూడి, అప్పారావు పేట గ్రామా లకు నర్సాపురం డిపో బస్సును ఏర్పాటు చేయాలని డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్ మంగళవారం నర్సాపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌ను కలిసి విన్నవించారు. ఆయా గ్రామాల నుంచి నిత్యం విద్యార్థులు చదువుకోవడానికి నర్సాపు రంలో కళాశాలలకు వెళ్లి వస్తుంటారని, బస్సులేకపోవడంతో 9 కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి గరిసేపూడి అండర్ టెన్నల్ వద్ద బస్సులు ఎక్కుతున్నారని దీంతో సమయానికి విద్యార్థులు కళాశాలలకు వెళ్లలేకపోతున్నారని అన్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి డిపో మేనేజర్‌తో మాట్లాడగా బస్సును త్వరలో ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు.

డెల్టా కాలువలు, డ్రెయిన్లపై లైడార్ సర్వే

మే నెలలోపు రిపోర్టు రూ.13.4 కోట్లతో ఐఐసీటీతో ఒప్పందం: మంత్రి నిమ్మల

రాజమహేంద్రవరం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): డెల్టా పంటను ముంపు బారి నుంచి తప్పించే ప్రయత్నాలను ప్రభుత్వం వెతకడం మొదలు పెట్టింది. కాలువల్లో పూడిక, డ్రెయిన్లు సరిగ్గా లేకపోవడం వల్లే ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోని ఏటా పంట ముంపునకు గురవుతుందని ఆలోచనకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారంపై దృష్టి సారించింది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో మంగళవారం ఇరిగేషన్ అధికా రుల సమీక్ష జరి గింది.ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వర్రావు, ఈఎన్‌సీ నరసింహ మూర్తి, డెల్టా సీఈ శేషు బాబు, ఎస్ఈ గోపీనాథ్, ఏలూరు ఎస్ఈ దేవ ప్రసాద్, ఈఈలతో ఈ సమీక్ష జరిగింది. ఈ నెలలోనే సర్వే మొదలవుతుందని, ప్రధాన కాలువలు, డ్రెయి న్లలో పూడిక ఏ స్థాయిలో ఉంది. వాటి పరిస్థితి ఏంటనేది మ్యాప్‌లతో సహా ఈ సర్వే చేయను న్నారు. ధవళేశ్వరం ఇరి గేషన్ సర్కిల్ పరి ధిలోని తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలలో మొత్తం ఈ సర్వే జరుగుతుంది ఇరిగేషన్ అధి కారుల సహకారంతో ఐఐసీటీ ఈ సర్వే నిర్వహించనుంది. కాగా డ్రిప్ పథకం కింద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి మరమ్మతులకు కేటా యించిన రూ.150 కోట్లతో ఎప్పుడు పనులు మొదల పెడతారనేది సమావేశంలో నిర్ణయించలేదు. సర్వేపైనే ప్రధాన దృష్టి పెట్టడం గమనార్హం.

ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌లు

ఏలూరు టూటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో రూ.2.5 కోట్ల నిధులతో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తెలిపారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తునట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, నాలుగు పాఠశాలల్లో ల్యాబ్‌లు ఏర్పాటు చేయడానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏఐ ల్యాబ్‌లకు అయ్యే ఖర్చులు భరించేందుకు ఓఎన్‌జీసీ సంస్థను ఒప్పించినట్లు మహేశ్ తెలిపారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, కైకలూరు, చింతలపూడి బుట్టాయిగూడెం, నారాయణ డిగ్రీ కాలేజీలు, ఉన్నత పాఠశాలలు అయిన ఏలూరు, బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం, రాజవరంలో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఎంపిక

కొయ్యలగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):నాయీ బ్రాహ్మణుల నూతన కార్యవర్గం ఎంపిక ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా కాకరపర్తి గంగాజలం, పట్టణ అధ్యక్షుడుగా కే.హరి, కోశాధికారిగా సత్తిబాబు, సెక్రటరీగా గణేశ్‌ను ఎంపిక చేశారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు మడుకూరి బ్రదర్స్, అల్లంకి శ్రీను, సూదికొండల గణేశ్, ఆదినారాయణ, పోసిబాబు, పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కామవరపుకోట, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో ఈ నెల 10న మధ్యాహ్నం 2 గంటలకు కామవరపుకోట ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో బి.శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల ప్రగతి తీరును అధికారులు వివరిస్తారని, సభ్యులు ప్రవేశపెట్టిన అంశాలపై చర్చలు ఉంటాయన్నారు. మండల పరిషత్ సభ్యులు హాజరుకావాలని, వివిధ శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలతో హాజరవ్వాలని ఎంపీడీవో తెలియజేశారు.



సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఐక్య ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు

బుట్టాయగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల పాస్టర్స్ ఫెలోషిప్ 20వ ఐక్య ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం బుట్టాయగూడెంలో ఘనంగా జరిగాయి. పాస్టర్ కుమార్ పాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎల్ఎస్ఎం ఫౌండర్&డైరెక్టర్ ఎంఇ దేవసహాయం వాక్యసందేశాన్ని అందజేశారు. ఏసుక్రీస్తు ప్రతి ఒక్కరి హృదయంలో జన్మించినపుడే ఆయన రాజ్యానికి వారసులవుతారని తెలిపారు. క్రిస్టమస్ ప్రాముఖ్యతను క్రైస్తవులు తెలుసుకుని ప్రజలకు వివరించాలన్నారు. సర్వమానవాళిని పాపం నుంచి రక్షించడానికి ఏసుక్రీస్తు లోకానికి రావడం జరిగిందన్నారు. క్రీస్తు బోధనలు ఆచరించి ఆదర్శవంతులుగా జీవించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఫెలోషిప్ అధ్యక్ష, కార్యదర్శులు పలివెల దావీదు, కొప్పుల దానియేలు, కోశాధికారి పోలోజు దావీదు, టి.పాల్ జార్జిముల్లర్, జోషప్, చిన్నం అలెగ్జాండర్, బషీర్‌పాల్ మండలంలోని పాస్టర్లు హాజరయ్యారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

రోడ్డు పనులకు ఎమ్మెల్యే ధర్మరాజు శంకుస్థాపన

నిడమర్రు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కాలనీ వాసుల మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. బుధవారం నిడమర్రు మండలం భువనపల్లి కొత్త కాలనీలో నూతనంగా నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే ధర్మరాజు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.36 లక్షలతో నిర్మించనున్న మెటల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కిలారి సత్యవతిరవిబాబు, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, జనసేన నాయకులు నిమ్మల దొరబాబు, అల్లుమోలు అరుణ్ కుమార్, సంకు నాగశేషు, తన్నీడి వాసు,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న కొండ్రెడ్డి కిశోర్

టీడీపీ నాయకుడు కొండ్రెడ్డి పుట్టిన రోజు వేడుక

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ పుట్టిన రోజు వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పలు సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై కిషోర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కిశోర్ కేక్ కట్ చేసి నాయకులకు పంచారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, దాసరి శ్యామ్ చంద్రశేషు, రాష్ట్ర క్షత్రియ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, జడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, బూరుగుపల్లి సూరిబాబు, పెనుమర్తి రామకుమార్, అబ్బిన దత్తాత్రేయ, గుమ్మడి ప్రసాద్, చెరుకూరి శ్రీధర్, బొబ్బర రాజ్‌పాల్ కుమార్, మద్దిపాటి నాగేశ్వరరావు, రాజాన పండు, కొప్పాక శ్రీనివాసరావు, చింతలనాని పాల్గొన్నారు.

మా గ్రామాలకు బస్సులు తిప్పండి మహాప్రభో

▸▸ గ్రామాల్లో రోడ్లు మెరుగుపడ్డాయంటున్న ప్రజలు

చింతలపూడి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): చింతలపూడి మండలంలో మెరుగుపడ్డ రోడ్లలో బస్సు సర్వీసులు నడపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో బాలువారిగూడేనికి సర్వీసు నడిచేదని, ఈ పంచాయతీలో నారపాంవారిగూడెం, ఉర్లగూడెం గ్రామాలు ఉన్నాయి. ఏ అవసరం వచ్చినా చింతలపూడి రావాల్సి ఉంటుంది. గతంలో రద్దు చేసిన సర్వీసును పునరుద్ధరించాలని కోరుతున్నారు. చింతలపూడి, ప్రగడవరం, పొనుకుమాడు, దేశవరం మీదుగా ద్వారకాతిరుమలకు బస్సు సర్వీసు నడపాలని పొనుకుమాడు గ్రామ నాయకుడు, శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ కొప్పెర్ల నాగరాజు కోరుతున్నారు. కాంతంపాలెం, గణిజర్ల మీదుగా గురుభట్లగూడెం వరకు, పట్టాయిగూడెం, వెంకటాపురం, వెంకటాద్రిగూడెం గ్రామాలకు సర్వీసులు పునరుద్ధరించాలని, యండపల్లి-శివపురం మార్గంలో రోడ్లు బాగున్నాయని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏలూరు-సత్తుపల్లి బస్సులు ఎక్కే వారికి ఉచితం బస్సు పథకం అమలుకావడవంలేదని, ఇవి అంతర్ రాష్ట్ర సర్వీసు అని చెబుతున్నారని వాపోయారు. తమ గ్రామాల ప్రజలకు కనీసం తెలంగాణ సరిహద్దు వరకైనా ఉచితంగా బస్సు సర్వీసులు అనుమతించాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ఉండటమే శాపమా అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు గాని, ప్రజాప్రతినిధులుగాని పట్టించుకుని రోడ్లు బాగైన గ్రామాలకు బస్సు సర్వీసులు నిర్వహించి ఈ గ్రామాల వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

రండి బాబూ రండి

(5వ పేజీ తరువాయి)

బయటికొచ్చిన మాజీ ఎమ్మెల్యే చేష్టలతో ఇద్దరు జెడ్పీటీసీలు పార్టీకే దూరంగా ఉంటున్నారు.ఓవరాల్ వైసీపీ గ్రాఫ్ పడిపోతుండటంతో పార్టీని ఎలా రక్షించుకోవాలన్న తాపత్రయంతోనే అధిష్ఠానం పదవుల పందేరానికి తెరతీయడం చర్చనీయాంశమైంది.

జిల్లా కేంద్రంలోను పార్టీ కేడర్ ఢల్

జిల్లా కేంద్రం ఏలూరులో పార్టీకి పనిచేసే నాయకులు కరువయ్యారు. పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాల్లో ఇలా కనపడి.. అలా జారుకుంటున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ ఒక్కరే కార్యక్రమాలను పూనుకొని వెళుతున్నారు. ఉంగుటూరులో కార్యకర్తలు మధ్య స్తబ్దత నెలకొంది. వివిధ ఆందోళన కార్యక్రమాల్లో ఎస్సీ సామాజిక వర్గం నేతలు బయటకు వస్తున్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇప్పుడిప్పుడే పార్టీ కార్యక్రమాల్లోకి వచ్చారు.కోటి సంతకాల సేకరణ వెనుబడటంతో ఇటీవలే ఒకటి, రెండు కార్యక్రమాలు చేపట్టారు. క్యాడర్ చాలా వరకు జారుకున్నారు. నూజివీడులో సీనియర్, మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప అప్పారావు పార్టీ కార్యక్రమాల్లో అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వంలో చేసిన కోట్లాది రూపాయల పనులకు బిల్లులు రాకపోవడంతో ఆయన సైలెంట్ అయిపోయారు. ఆరు నెలలు గడిచాక బయటకొస్తానంటూ పార్టీ క్యాడర్ వద్ద ఇటీవల ప్రకటించారు. చింతలపూడి నియోజకవర్గంలో వైసీపీ అంతంతమాత్రంగా ఉంది. ఇక్కడ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు ప్రజలకు అందుబాటులో లేరు. కార్యక్రమాలు నిర్వహిస్తే ఏలూరు నుంచి వచ్చి.. వెళతారు. మండల పార్టీ, ఇతర ముఖ్య నాయకులు నియోజకవర్గ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. పోలవరంలోనూ కేడర్ స్తబ్ధుగానే ఉంది. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కార్యక్రమాలను తీసుకుంటున్నారు. నేతలు కేవలం బుట్టాయగూడెం వరకు పరిమితమయ్యారు. మిగతా మండలాల్లో పార్టీ కార్యక్రమాలు చెప్పుకోదగ్గ స్థాయిలో జరగడం లేదు.

అన్నీ పసలేని కార్యక్రమాలే

ప్రజల పక్షాన అంటూ పలు ఆందోళన చేసిన వైసీపీకి ఏలూరు జిల్లాలో చెప్పుకోదగ్గ మైలేజీ రాలేదు.యువత పోరు పేరిట శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి అనుచర గణంతో కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా అంశాలపై ఆందోళన చేపట్టారు. అక్కడ నాయకులు, కార్యకర్తల రాకతో కొంత వరకు పరవాలేదనిపించారు. ఇక ఇతరత్రా చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపు ర్యాలీలు, రైతుల పంట నష్టపరిహారం చెల్లింపు కార్యక్రమాలు చప్పగా సాగాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ జరిగిపోతున్నట్లు విషప్రచారం చేస్తూ అక్టోబరు పది నుంచి రెండు నెలలపాటు సాగిన కోటి సంతకాల సేకరణ అదే కోవలోకి చేరింది. జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రాల్లోనే తప్ప గ్రామాల్లోను పెద్దగా చెప్పుకోదగ్గ రీతిలో వెళ్లలేకపోయారు. నాయకులు, క్యాడర్ కూడా సొంత మనుషులు, వారికి తెలిసిన వారితో సంతకాల సేకరణ ఎట్టకేలకు పూర్తి చేసే స్థాయికి తీసుకొచ్చినట్లు ఆ పార్టీ కేడర్‌లోనే చర్చ సాగుతోంది.

రాయితీలు వినియోగించుకోండి

ఉద్యాన శాఖ సహాయ సంచాలకుడు సంతోష్

పెదవేగి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): కోకో గింజలు ఆరబెట్టడానికి సోలార్ కోకో డ్రయర్లను రాయితీపై అందిస్తున్నామని ఉద్యానశాఖ ఏలూరు సహాయ సంచాలకుడు కె.సంతోష్ అన్నారు. కోకో గింజల నాణ్యతా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెదవేగి మండలం జగన్నాథపురం, కొండలరావుపాలెం గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకుడు సంతోష్ మాట్లాడుతూ కోకో గింజల నాణ్యత వాటిని ఆరబెట్టే విధానంపై ఆధారపడి ఉందన్నారు. సేకరించిన గింజలను సమయానుకూలంగా ఆరబెట్టి, నిల్వ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 7శాతం తేమ ఉండేలా ఆరబెట్టాలని చెప్పారు. అయితే ఆరబెట్టే సమయంలో వాతావరణం అనుకూలించకపోతే గింజ నాణ్యత దెబ్బ తింటుందని, దీంతో ఆశించిన ధరకూడా లేక రైతులు నష్టపోతారని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రైతులకు 40శాతం రాయితీ(రూ.1.40లక్షలు)పై సోలార్ డ్రైయర్లను అందిస్తోందని చెప్పారు. అలాగే 35శాతం రాయితీపై మినిమల్ ప్రోసెసింగ్ యూనిట్‌లను అందిస్తోందని, ఈ పథకంలో ప్లాస్టిక్ క్రేట్స్, పాలీషీట్స్, చెక్కపెట్టేలు, చెక్క ప్లాట్‌ఫామ్స్‌ను అందిస్తామన్నారు.దీంతోపాటు 50శాతం రాయితీ(రూ.2లక్షలు)పై పాక్ హౌస్‌లను ఉద్యానశాఖ అందిస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఈ సదస్సులో చీడపీడల యాజమాన్యం, ఎరువులు, పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. విజయరాయి ఉద్యాన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మాధవీలత, పెదవేగి మండల ఉద్యానశాఖాధికారిణి ఎం.రత్నమాల, వీహెచ్‌ఏ రమేష్ పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న సంతోష్

జాతరను శాంతియుతంగా నిర్వహించాలి : ఆర్డీవో

ఏలూరు క్రైం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏలూరు నగరంలో జరగనున్న అమ్మవార్ల జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని రెవెన్యూ డివిజినల్ అధికారి అచ్యుత్ అంబరీష్ అన్నారు. ఏలూరు వన్‌టౌన్ పరిధిలోని తూర్పు, పడమర, దక్షిణపు వీధిలో కొలువైన అమ్మవార్ల జాతర కమిటీ పెద్దలతో, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, ఏలూరు వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ, ఏలూరు తహసీల్దార్ గాయిత్రి, పలువురు అధికారులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నిర్ణయాలు, సూచనలు జారీ చేశారు. జాతర పరిధిలు, మూడు జాతర కమిటీల పెద్దలతో విడివిడిగా మాట్లాడి నిర్ణయించిన సరిహద్దుల్లోనే నిర్వహించుకోవాలన్నారు. దీని వల్ల సంఘర్షణలకు తావు లేకుండా ఉంటుందన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణకు అనుకూలంగా ప్రతి వీధి జాతర ఊరేగింపు రూటు మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని కమిటీలకు సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అమ్మవార్ల ఊరేగింపు సమయాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరోధించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఊరేగింపు సమయాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని, చట్టాలను అతిక్రమించకూడదని కమిటీలకు స్పష్టమైన సూచనలిచ్చారు. సమావేశం ద్వారా కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అధికారుల పాత్ర, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.



కమిటీలకు సూచనలు చేస్తున్న పోలీసులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని

గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

పెదపాడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నట్టు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదపాడు మండలం అప్పనవీడులో మండల క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి సభ్యులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చింతమనేని మండలంలోని 23 పంచాయతీలకు సంబంధించి గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణం స్పందించాలన్నారు. కూటమి శ్రేణులు, బ్యాంకు అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనాలివ్వాలి

ఏలూరు టూటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం అన్యాయమని ఏపీ ఎన్‌జీఎస్ అసోసియేషన్ ఏలూరు అధ్యక్షులు శ్రీధర్‌రాజు అన్నారు. నగర పాలక సంస్థ వద్ద ఉన్న కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రాజు మాట్లాడుతూ స్వీపర్లకు రూ.4 వేలు, శానిటేషన్ వర్కర్లకు నెలకు రూ.6 వేలు జీతాలతో కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ నెంబర్ 7 ప్రకారం 15వేలు కనీసవేతనం అమలు చేయాలన్నారు. రత్నబాబు, కే.విజయలక్ష్మి, కృష్ణవేణి, రాజు, ఆంథోని, ప్రియాంక, దుర్గా, బాలబాలజీ, లక్ష్మణ్ రావు, చిట్టెమ్మ, లీలారాణి, శ్రీలేఖ, రమాదేవి, తిరుపతమ్మ పాల్గొన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు సోమయ్య నాయకత్వం వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

శ్మశాన వాటికలకు స్థలం ఏర్పాటు చేస్తా

ఏలూరు టూటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): క్రైస్తవుల స్మశాన వాటికల కోసం అనువైన స్థలాన్ని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి హామీ ఇచ్చారు. పత్తేబాద తెలుగు బాప్టిస్టు సెంట్రల్ చర్చ్‌లో వివిధ క్రైస్తవ సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ క్రైస్తవ సంఘాలన్ని సమిష్టిగా సమస్యలపై పోరాడాలన్నారు. తాను వెనుక నుంచి క్రైస్తవుల సమస్యల పరిష్కరిస్తానన్నారు. ముఖ్యంగా శ్మశాన వాటికలకు స్థలం కోసం ఎప్పటి నుంచో క్రైస్తవ సంఘాల నాయకులు కోరుతున్నారని త్వరలోనే స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఐసీఎం చర్చ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ జాన్‌ఎస్‌డీ రాజు, టీవీ వర్తమానికులు బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ కారుపాటి శాంతిసాగర్, మన్నా చర్చ్ సీనియర్ పాస్టర్ ఎం.జ్యోతిరాజు, రెవరెండ్ ఎబినేజర్ శాస్త్రీ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న తహసీల్దార్ సాయిబాబా

క్రీడలతో మానసిక ఉల్లాసం

టి.నరసాపురం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తహసీల్దార్ టి.సాయిబాబా తెలిపారు.స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి క్రికెట్ అండర్ -14 విభాగంలో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన కాసగాని సాయిదీపక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. సాయిదీపక్ త్వరలో జమ్మూ కాశ్మీర్, ఒరిస్సా రాష్ట్రాల్లో జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు బి.ఎల్.స్వామి, పీడీ అడపా రామకృష్ణ, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన

కామవరపుకోట, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ హైస్కూలు ఆవరణలో మంగళవారం విద్యార్థులకు నేల, ఆరోగ్యం, సంతానోత్పత్తి పథకంలో భాగంగా విద్యార్థులకు సాగుపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో లోటుపాట్లను తెలియజేశారు. వ్యవసాయశాఖ సహాయకులు మనోహర్, గిరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

భీమడోలు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆగడాలలంక జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం తోట మీనాకుమారి అన్నారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాలకు ప్రత్యేక కార్యాచరణ



విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్న దృశ్యం

లింగపాలెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులంతా చదువులో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమం ఈ నెల 6 నుంచి మార్చి 14వ తేదీ వరకు జరగనుంది. ఈ మేరకు తమ పాఠశాలలో పటిష్టంగా అమలు చేయనున్నట్టు లింగపాలెం మండలం సింగగూడెం హైస్కూల్ హెచ్ఎం వి.ప్రణతి తెలిపారు. తమ పాఠశాలలో ప్రభుత్వం సూచించిన విధంగా ప్రత్యేక ప్రశ్నాపత్రాలతో పరీక్షలు పెడుతున్నట్టు తెలిపారు. ఉదయం 8 నుంచి తొమ్మిది గంటల వరకు ప్రతి రోజూ ఒక్కో సబ్జెక్ట్‌పై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు.

పరీక్షలపై అవగాహన వస్తోంది : వి.ప్రణతి



తోటి విద్యార్థులతో కలిసి ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాం. ఎక్కువ మార్కులు సాధించడానికి ఈ తరగతులు ఉపయోగపడతాయి. పరీక్ష ఎలా రాయాలో తెలుస్తోంది.

సందేహాలు నివృత్తి చేసుకుంటున్నాం: ఎం.జాహ్నవి



సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుంటున్నాం. అంతేకాకుండా చదువుపై కూడా ఏకాగ్రత పెరుగుతోంది. మరింతగా శిక్షణ తీసుకుని పరీక్షల్లో రాణిస్తాం.

412 మంది విద్యార్థులు ఉన్నారు..

మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. ప్రభుత్వ హైస్కూళ్లలో 412 మంది విద్యార్థులున్నారు.

కేవీ దుర్గారావు, ఎంఈఓ, లింగపాలెం

నానో ఎరువులతో పంటలకు లాభం

లింగపాలెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న సాగులో రైతులు మెలకువలు పాటించాలని, వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలు, సలహాలు పాటిస్తే పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని లింగపాలెం మండల వ్యవసాయాధికారి వి.ప్రదీప్ కుమార్ రైతులకు సూచించారు. లింగపాలెం మండలం లింగపాలెం, ముడిచర్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న సాగుచేసిన రైతుల పంటపొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మొక్కజొన్న సాగులో పాటించాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలపై సలహాలను రైతులకు వివరించారు. సర్పంచ్ రావి లక్ష్మి, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఏలూరుటూటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రధాన ఉపకులాలైన మాదిగ, మాల, రెల్లి సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు. దళిత జేఏసీ ఆధ్వర్యంలో జాతీయ రౌండ్ టేబుల్ సమావేశం వీగ్రాండ్ పంక్షన్ హాల్లో జరిగింది. తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ దళిత నేతలంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉండగా ఎన్ఎస్ఎఫ్ బీసీ పథకం ద్వారా దళిత నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. మళ్లీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దళితులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. భారత కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని,సంస్థల ఎన్నికల్లో రోటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. 12అంశాలతో కూడిన ఏజెండాను ప్రవేశపెట్టి అనుమతించారు. మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఏలిజ, దళిత జేఏసీ జాతీయ చైర్మన్ పెరికె వరప్రసాదరావు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

లింగపాలెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు కె.వి.దుర్గారావు, జె.రవీంద్ర అన్నారు. మండలంలోని మఠంగూడెం, సుందరరావుపేట గ్రామాల్లో పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా? ఆహారపదార్థాలు రుచిగా ఉన్నాయాలేదా? అని అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎంఈవోలు మధ్యాహ్న భోజనం చేశారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న తల్లీ,కొడుకులకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.25 వేల నగదు అందజేశారు. పట్టణానికి చెందిన పునుగుపాటి లక్ష్మీపార్వతి పేగులో రాళ్లు ఏర్పడగా ఆమె కుమారుడు హరికిరణ్ బ్రెయిన్ సంబంధిత వ్యాధితో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో స్థానిక రజక సంఘం నాయకులు, పట్టణ అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ అసోసియేషన్ కలిసి వాట్సాప్ గ్రూపుల ద్వారా సేకరించిన నగదు రూ.25 వేలను అందజేశారు. ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాటపర్తి పోసిబాబు మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. సంపంగి నాని, మెట్ట సత్యనారాయణ, ములగాల లక్ష్మణ్, తలుపుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆస్పత్రి అధికారులు

స.హ. చట్టంపై అవగాహన


ఏలూరు క్రైం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టంపై ఏలూరులోని జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి కార్యాలయంలో మంగళవారం అవగాహన కల్పించారు. స.హ. చట్టంపై అందే దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని, తదితర అంశాలపై జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డాక్టర్ పాల్ సతీష్ కుమార్ సిబ్బందికి తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి ఏలూరు జిల్లా డాక్టర్ పాల్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ జి.బేబి, సిబ్బంది కృష్ణంరాజు, మహిధరాచార్యులు, ఆసుపత్రుల పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక పార్కులు

ఏలూరుటూటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దేశంలోనే అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు రాష్ట్రంలో ఉన్నట్టు కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ వెల్లడించారు. పార్లమెంట్‌లో ఎంపీ పుట్టా మహేష్ అడిగిన ప్రశ్నకు మంత్రి జితిన్‌ప్రసాద్ సమాధానమిచ్చారు. దేశంలో 4597 పారిశ్రామిక పార్కులున్నాయన్నారు. వీటిలో రాష్ట్రంలోనే అత్యధికమన్నారు. పారిశ్రామికాభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం, ద్వారా కేంద్రం తన వంతు తోడ్పడుతోందన్నారు.

ఘనంగా అన్నదానం

పెదపాడు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పెదపాడు మండలం అప్పనవీడులో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 350 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. మంగళవారం కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో పి.తారకేశ్వరరావు, దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

టీడీపీ నాయకులకు శిక్షణ

పోలవరం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతున్న పార్టీ మండల అధ్యక్షుల శిక్షణా కార్యక్రమంలో మంగళవారం టీడీపీ మండల అధ్యక్షులు మంగిన కొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలవరం మండల టీడీపీ నాయకులు పెద్దేహపు వీరవెంకట సత్యన్నారాయణ, మంగిన కొండ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ బాలాజీతో మమేకమై పోలవరంలో టూరిజం అభివృద్ధి కోసం చేపట్టాల్సిన, పలు అభివృద్ధి పనుల కోసం చర్చించారు.

ఎమ్మెల్యే పితాని పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకల్లో రాష్ట్ర క్షత్రియ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు నంబూరి రామచంద్ర రాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు మంగళవారం పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు సురేశ్, సోంబాబు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కొయ్యలగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం జరిగే ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని మండల జనసన అధ్యక్షుడు తోట రవి, మండల టీడీపీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు కోరారు. ఉదయం 9గంటలకు బయ్యన్నగూడెం నుంచి సరిపల్లె వెళ్లే రహదారికి శంకుస్థాపన అనంతరం సరిపల్లెలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఆయా కార్యక్రమాల విజయవంతానికి కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.



దాసాంజనేయ స్వామికి అభిషేకాలు

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): స్థానిక నరసింహారావుపేటలోని దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం మార్గశిర మాసం కావడంతో ఆలయ ప్రధాన అర్చకులు రెండుచింతల నారాయణ శర్మ స్వామికి పంచామృతాభిషేకం జరిపి అనంతరం లింగాకృతిలో బూరెలతో అలంకారం జరిపి హారతులు ఇచ్చి నివేదన సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

● స్థానిక కోటదిబ్బ వద్ద ఉన్న గణపతి త్రిదేవి పీఠం ప్రాంగణంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త చిందా రాజు భక్తులకు మహా అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేశారు. రేషన్ డీలర్ల సంఘ నాయకులు రాజులపాటి గంగాధరరావు, పసుపులేటి శివ, కృష్ణంరాజు భక్తులకు సేవలందించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన ఆర్జేడీ

నూజివీడు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుజాత రాణి మంగళవారం నూజివీడు మండలం మర్రిబంధం అంగన్‌వాడీ కేంద్రాన్ని, నూజివీడు మున్సిపల్ పరిధిలోని దానంతోట అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. హాజరు రిజిస్టర్, పిల్లల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ విధిగా పాటించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం, అభివృద్ధి

చాట్రాయి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతతోనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో జి రాజు అన్నారు. మండలంలోని పోలవరంలో తడి, పొడి చెత్త సేకరణను మంగళవారం ఆయన పరిశీలించారు. దుకాణాలు, ఇళ్ళ నుంచి వచ్చే చెత్తను ఎక్కడిపడితే అక్కడ వేయటం వల్ల అపరిశుభ్రత తాండవించి వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు.



మార్పు సభలో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత

సారా తయారీ విరమిస్తే ఉపాధి

చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సారా వృత్తిని వదులుకున్న వారికి నవోదయం 2.0లో భాగంగా మార్పు పథకం ద్వారా గౌరవప్రదంగా జీవించటానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏలూరు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బోయపాటి శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ కేవీఎన్ ప్రభుకుమార్ అన్నారు. చాట్రాయి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ గతంలో సారా తయారీ, అమ్మకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొని, అనంతరం ఆ వృత్తిని మానుకొని సక్రమ జీవన విధానంలోకి ప్రవేశించిన కుటుంబాలకు ఉపాధికి చేయూత అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. వారికి ఆసక్తి ఉన్న వృత్తులకు వెలుగు, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థికాభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తామని, వీరి కుటుంబాలలో విద్యావంతులైన పిల్లలు ఉంటే జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఆవులయ్య, డీఆర్‌డీఏ ఏపీడీ అనిత, ఏజీఎం చెన్నకేశవులు, ఎంపీడీవో జి రాజు, నూజివీడు, కైకలూరు ఎక్సైజ్ సీఐలు మస్తానయ్య, షేక్ రమేష్, సారా వృత్తిని మానుకున్న వారు హాజరయ్యారు.

లంక గ్రామాలకు బస్సు ఏర్పాటు చేయరూ..



ఎమ్మెల్యే నాయకర్‌కు సమస్య వివరిస్తున్న దృశ్యం

కలిదిండి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): లంక గ్రామాలైన పెద లంక, పెద పుట్లపూడి, అప్పారావుపేట గ్రామాలకు నర్సాపురం డిపో బస్సును ఏర్పాటు చేయాలని డీసీ చైర్మన్ ముద్దం బోగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్ మంగళవారం నర్సాపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌ను కలిసి విన్నవించారు. ఆయా గ్రామాల నుంచి నిత్యం విద్యార్థులు చదువుకోవడానికి నర్సాపురంలో కళాశాలలకు వెళ్లి వస్తుంటారని, బస్సులేకపోవడంతో 9 కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి గరిసేపూడి అండర్ టెన్నల్ వద్ద బస్సులు ఎక్కుతున్నారని దీంతో సమయానికి విద్యార్థులు కళాశాలలకు వెళ్లలేకపోతున్నారని అన్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి డిపో మేనేజర్‌తో మాట్లాడగా బస్సును త్వరలో ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు.

నిర్మాణాలకు దాతలు సహకరించాలి

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ఏసీ గంగా శ్రీదేవి



ముదినేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటరులోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని అన్ని సౌకర్యాలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు రూ. 2 కోట్ల వ్యయం కాగల ప్రణాళికలను రూపొందించినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి తెలిపారు. ఆలయంలో స్వామి వారి అంతరాలయ ముఖ ద్వారానికి వెండితొడుగు, కార్యాలయ భవనం, పాలపొంగళ్ళశాల, అన్నదాన, వంట శాల భవనం, షాపింగ్ కాంప్లెక్స్, ఓవర్ హెడ్ ట్యాంక్, సర్పదోష నివారణ ఆలయం నిర్మాణానికి ప్రణాళికలను రూపొందించినట్టు, నిర్మాణాలకు దాతల నుంచి విరాళాలను సేకరించి మ్యాచింగ్ గ్రాంటుగా ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ద్వారా ప్రభుత్వం నుంచి కూడా నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జుజ్జవరానికి చెందిన జన్ను తారక హరి ప్రసాద్, రాజ్యలక్ష్మి దంపతులు, చెన్నూరు శివారు గొల్లగూడెం గ్రామానికి చెందిన చిలకంటి నాగమణి ఇచ్చిన విరాళం రూ. 6 లక్షలతో కేశఖండన శాల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు.



చాట్రాయి పీహెచ్‌సీ వద్ద వైద్య సిబ్బందితో బీజేపీ నాయకులు

వైద్య సిబ్బందికి బీజేపీ నాయకుల సత్కారం

చాట్రాయి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):మండలంలో అన్ని గ్రామాల్లో సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు జరిగిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాలలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వైద్యులు విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, దుర్గాప్రసాద్, సిబ్బందిని మంగళవారం చాట్రాయి పీహెచ్‌సీలో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బుర్రి శ్రీకర్ సన్మానించారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ముత్తారెడ్డి, వాసుదేవరావు, సుమలత, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన దృశ్యం

దాతల సహకారంతో..
విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మునునూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రమణక్కపేట, ముసునూరు జడ్పీ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందజేశారు. ముసునూరు పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావులు రూ. 8వేలు విలువ గల స్టడీ మెటీరియల్ 60 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. అలాగే రమణక్కపేట పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూ. 4వేలు విలువ గల స్టడీ మెటీరియల్‌ను ఎంపీపీ కొండా దుర్గాభవాని చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షులు పద్మకిషోర్, ప్రధాన కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	149, 158, 169
చికెన్ విత్ స్కిన్	284
చికెన్ స్కిన్‌లెస్	294
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	

8 ఏళ్లుగా మరమ్మతుల్లేవు!



ఇంగిలిపాకలంక - పెనుమాక లంక ఆర్‌అండ్‌బీ రోడ్డు దుస్థితి



అధ్వానంగా కొల్లేరు గ్రామాల రహదారులు

వానాకాలంలో మరీ దారుణం..

మండవల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అధికారులు మారిన ప్రభుత్వాలు మారుతున్నా కొల్లేరు లంక గ్రామాల రహదారుల దుస్థితి మారడం లేదు. శిథిలావ్యవస్థకు చేరి రెండు దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ రోడ్ల నిర్మాణానికి అధికారులు పూనుకోవడం లేదు. అసలు ఇవి రహదారులేనా అన్న సందేహాన్ని ప్రజలకు కలిగించేలా పరిస్థితులు తయారయ్యాయి. గత ప్రభుత్వం ఐదేళ్లలో పాలనలో నాయకులు కానీ అధికారులు కానీ ఈ రోడ్లను పట్టించుకోలేదు. 2018, 2024లో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగినా నిర్మాణం జరగలేదు. మండవల్లి మండలంలోని పెద యడ్లగాడి నుంచి సిద్ధాంతం వరకు ఉన్న తారు రోడ్డు పెనుమాకలంక నుంచి ఇంగిలిపాకలంక వరకు అధ్వానంగా మారింది. భారీ గోతులు... ఎత్తుపల్లాలు. పక్కనే ఉన్న కాల్వలోకి సగం జారి ప్రమాదాలకు నెలవుగా మారింది. చినుకు పడితే వాహనాలు ముందుకు కదలవు. వర్షాలకు గుంతల్లో నీరు చేరి చేపల చెరువులను తలపిస్తున్నాయి. భారీ ఎత్తున పేరుకుపోయిన బురదలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. రాత్రి పూట ఈ మార్గంలో వెళ్లాలంటేనే వాహన చోదకులు భయపడుతున్నారు. లంక గ్రామాల్లోని ప్రజ లంతా కొల్లేరును నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులే. వేకువజామున సరస్సులో వేటకు వెళ్ళి చేపలను మార్కెట్టకు తరలించి ఆ వచ్చిన సొమ్ముతో కుటుం బాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆడామగ ఇద్దరూ పనిచేస్తేనే తప్ప జీవనం సాగదు. రోడ్డు దారుణంగా తయారవడంతో రవాణా వ్యవస్థలు పూర్తిగా మూసుకు పోయాయి. చేపలను మార్కెట్‌కి తరలించాలంటే తప్పనిసరిగా ద్విచక్ర వాహనం ఉండాల్సిందే. అయితే వాహనం నడవని దుస్థితి. ఐదారు కిలోమీటర్లు తట్టనెత్తిన పెట్టుకుని వెళ్లవలసిందే. కొల్లేరు లంక గ్రామాల రోడ్ల అధికారులకు, కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తున్నాయి. లంక గ్రామాల్లో రహదారుల మరమ్మ తుల పేరుతో ఏటా లక్షలాది రూపాయల నిధులు మం జూరవుతున్నా.. పనులు మాత్రం అంతంత మాత్రం గానే చేస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణ లున్నాయి. 2015, 2018 వరసగా రూ. 10 లక్షలు, రూ. 15 లక్షలు మంజూరైనా మరమ్మతుల జాడ లేదు. విసిగిపోయిన పలువురు రైతులు, గ్రామస్థుల సహకా రంతో అక్కడక్కడ సొంత నిధులను వెచ్చించి గోతులు పూడ్చినా ప్రయోజనం అంతంత మాత్రమే. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి రహ దారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతు న్నారు.

నిత్యం ప్రమాదాలు..

నిత్యం అనేక వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తూంటాయి. వరదలు, భారీ వర్షాల ధాటికి రహదారి పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా మారింది. అయినా మరమ్మతులు నిర్వహించడం లేదు. ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ చొరవతో పెదఎడ్లగాడి వద్ద గోతిని పూడ్చడంతో కొంత ఉపశమనం కలిగిందని గ్రామస్థులు తెలిపారు.



హెచ్‌ఎం శైలజకు రూ.10 వేల నగదును అందజేస్తున్న ఉపాధ్యాయిని చరిత

విద్యాభివృద్ధికి
రూ.10వేలు ఆర్థిక సాయం

కైకలూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యాలకు ఉపయో విధంగా దాతల ఆర్థిక సహకారాన్ని వినియోగిస్తున్నట్లు హెచ్‌ఎం కె శైలజ తెలిపారు. మంగళవారం కైకలూరు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయినీ ఉపాల్ప చరిత ఆమె అత్త వేమూరి కోటిభాస్కరమ్మ జ్ఞాపకార్థం రూ.10వేలు హెచ్‌ఎంకు అందజేశారు. ఈ నగదును పదో తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు హిందీ ఉపాధ్యాయిని చరితను అభినందించారు.

భారీ అన్నసమారాధన

కైకలూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి మహోత్సవాల ముగింపు సందర్భంగా చిన్నచెరువు గట్టుపై వేంచేసియున్న శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అన్నసమారాధనను నిర్వహించారు. మంగళవారం స్వామివారికి వివిధరకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి, సుమారు 7వేల మంది భక్తులుకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించగా కైకలూరుటౌన్ ఎస్సై డి వెంకటకుమార్ బందోబస్తు ఏర్పాట్లును నిర్వహించారు.

దాసాంజనేయ
స్వామికి విశేష పూజలు



కైకలూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): శ్రీసువర్చల సహిత దాసాంజనేయ స్వామి వారి కల్యాణ మహోత్సవాల సందర్భంగా మంగళవారం స్వామివారికి విశేష పూజలు అభిషేకాలను నిర్వహించారు. కైకలూరు కొరుకొల్లురోడ్డులో వేంచేసియున్న శ్రీసువర్చల సహిత దాసాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పరిమి శివయ్య ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. హనుమాన్ గోష్టి మహిళలతో హనుమాన్‌చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ, భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు.



శిరీషను అభినందిస్తున్న గద్దె రఘుబాబు

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ముసునూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టీడీపీ అధ్యక్షులు గద్దె రఘుబాబు అన్నారు. మంగళవారం ముసునూరు వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక ఏపీఎం రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షురాలిగా కోట శిరీష, సెక్రటరీగా నక్కా నాగమణి, ట్రెజరీగా జోజి మేరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ వెలుగు పథకంగా ద్వారా డ్వాక్రా మహిళలకు లక్షలాది రూపాయలను అతి తక్కువ వడ్డీకి రుణాలను ప్రభుత్వం ఇస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఏపీఎం మాట్లాడుతూ అన్ని గ్రామ సంఘాలు, గ్రూపులు సమావేశాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. స్త్రీనిధి మేనేజర్ గోపీనాథ్ మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలుకు సంబంధించి అధిక మొత్తంలో వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వీవోఏలు, సీసీలు, డ్వాక్రా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను నిత్యం పర్యవేక్షించాలి

» రైతులను ఇబ్బంది పెట్టొద్దు

» ఆర్డీవో అంబరీష్



వడాలిలో ఆరబెట్టిన ధాన్యం పరిశీలిస్తున్న ఆర్డీవో

ముదినేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్ళ విషయంలో అధికార్లు, రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శక సూత్రాల ప్రకారం వ్యవహరించాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ ఆదేశించారు. మండలంలోని పెయ్యేరు, పెదగొన్నూరు, కొత్తపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలైన మూడు రైస్ మిల్లులు, వడాలి రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ళను నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన గోనె సంచులనే ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. తేమ శాతం నిర్ధారించే మిషన్‌ను పరిశీలించి తేమ శాతాన్ని నిర్ణయించడంతో ఎటు వంటి పొరపాట్లు జరగకూడదని ఆర్డీవో తెలిపారు. రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వలను, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లింగ్ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. మద్దతు ధరను కల్పించే విషయంలో మిల్లర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. సింగరాయపాలెం, వడాలి, పెదగొన్నూరు ఏరియాల్లో రోడ్ల వెంబడి ఆర బెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, 17 శాతం తేమ ఉండే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. తహసీల్దార్ లతీఫ్‌పాషా, మండల ఏఓ వేణుమాధవ్, డీసీఎంఎస్ మండల ఇన్‌చార్జి విజయ్, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పదవ తరగతి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: ఎంఈవో



ముసునూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బోధనలను అందిపుచ్చుకుని, శ్రద్ధగా చదివి పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాశాఖ అధికారి బి.వి.యస్ సుబ్బారావు అన్నారు. మంగళవారం గుడిపాడు జడ్పీ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈవో పదవ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు పాఠాలను శ్రద్ధగా వినడంతోపాటు సాయంత్రం జరిగే క్లాసులకు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ఉపాధ్యాయులు కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉత్తమ బోధనలు అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న చైల్డ్ రైట్స్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

బాల్య వివాహాలను అరికట్టాలి

ఆగిరిపల్లి, డిసెంబరు 9, (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాలను అరికట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి పుష్పలత అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక ప్రచారోద్యమంపై క్రాఫ్ స్టేట్ కోఆర్డినేటర్ సీహెచ్ ప్రభాకర్ నాటక ప్రదర్శన నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అవసరమన్నారు. ఆడపిల్లలకు 18, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండక ముందు పెళ్ళిళ్ళు చేస్తే ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయన్నారు. బాలబాలికలు విద్యార్థి దశలో చదువుపై ఆసక్తి చూపించి ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్‌ను కలిగి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌కు అలవాటు పడి తమ యొక్క బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారని అన్నారు. క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రవిబాబు, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎస్. పార్వతి, బి. సౌజన్య, స్కూల్ టీచర్లు, ఏఎన్ఎం డి. శాంతిరేఖ, అంగన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రండి బాబూ రండి

(5వ పేజీ తరువాయి)

బయటికొచ్చిన మాజీ ఎమ్మెల్యే చేష్టలతో ఇద్దరు జెడ్పీటీసీలు పార్టీకే దూరంగా ఉంటున్నారు. ఓవరాల్ వైసీపీ గ్రాఫ్ పడిపోతుండటంతో పార్టీని ఎలా రక్షించుకోవాలన్న తాపత్రయంతోనే అధిష్టానం పదవుల పందేరానికి తెరతీయడం చర్చనీయాంశమైంది.

జిల్లా కేంద్రంలోను పార్టీ కేడర్ డల్

జిల్లా కేంద్రం ఏలూరులో పార్టీకి పనిచేసే నాయకులు కరువయ్యారు. పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాల్లో ఇలా కనపడి.. అలా జారుకుంటున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ ఒక్కరే కార్యక్రమా లను పూనుకొని వెళుతున్నారు. ఉంగుటూరులో కార్యకర్తలు మధ్య స్తబ్దత నెలకొంది. వివిధ ఆందోళన కార్యక్రమాల్లో ఎస్సీ సామాజిక వర్గం నేతలు బయటకు వస్తున్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇప్పుడిప్పుటే పార్టీ కార్యక్రమాల్లోకి వచ్చారు. కోటి సంతకాల సేకరణ వెనుబడటంతో ఇటీవలే ఒకటి, రెండు కార్యక్రమాలు చేపట్టారు. క్యాడర్ చాలా వరకు జారుకున్నారు. నూజివీడులో సీనియర్, మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప అప్పారావు పార్టీ కార్యక్రమాల్లో అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వంలో చేసిన కోట్లాది రూపాయల పనులకు బిల్లులు రాకపోవడంతో ఆయన సైలెంట్ అయిపోయారు. ఆరు నెలలు గడిచాక బయటకొస్తానంటూ పార్టీ క్యాడర్ వద్ద ఇటీవల ప్రకటించారు. చింతలపూడి నియోజకవర్గంలో వైసీపీ అంతంతమాత్రంగా ఉంది. ఇక్కడ ఇన్‌చార్జి కంభం విజయరాజు ప్రజలకు అందుబాటులో లేరు. కార్యక్రమాలు నిర్వహిస్తే ఏలూరు నుంచి వచ్చి. వెళతారు. మండల పార్టీ, ఇతర ముఖ్య నాయకులు నియోజకవర్గ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. పోలవరంలోనూ కేడర్ స్థబ్ధుగానే ఉంది. ఇటీవలే మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కార్యక్రమాలను తీసుకుంటున్నారు. నేతలు కేవలం బుట్టాయగూడెం వరకు పరిమితమయ్యారు. మిగతా మండలాల్లో పార్టీ కార్యక్రమాలు చెప్పుకోదగ్గ స్థాయిలో జరగడం లేదు.

అన్ని పసలేని కార్యక్రమాలే..

ప్రజల పక్షాన అంటూ పలు ఆందోళన చేసిన వైసీపీకి ఏలూరు జిల్లాలో చెప్పుకోదగ్గ మైలేజీ రాలేదు. యువత పోరు పేరిట శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అనుచర గణంతో కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా అంశాలపై ఆందోళన చేపట్టారు. అక్కడ నాయకులు, కార్యకర్తల రాకతో కొంత వరకు పరవా లేదనిపించారు. ఇక ఇతరత్రా చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపు ర్యాలీలు, రైతుల పంట నష్టపరిహారం చెల్లింపు కార్యక్రమాలు చప్పగా సాగాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ జరిగిపోతున్నట్లు విషప్రచారం చేస్తూ అక్టోబరు పది నుంచి రెండు నెలలపాటు సాగిన కోటి సంతకాల సేకరణ అదే కోవలోకి చేరింది. జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రాల్లోనే తప్ప గ్రామాల్లోను పెద్దగా చెప్పుకోదగ్గ రీతిలో వెళ్లలేకపోయారు. నాయకు లు, క్యాడర్ కూడా సొంత మనుషులు, వారికి తెలిసిన వారితో సంతకాల సేకరణ ఎట్టకేలకు పూర్తి చేసే స్థాయికి తీసుకొచ్చినట్లు ఆ పార్టీ కేడర్‌లోనే చర్చ సాగుతోంది.

జాబ్ మేళాకు హాజరు కావాలి

నూజివీడు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏలూరు సీఆర్ఆర్ అటానమస్ కళాశాలలో ఈ నెల 12న ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి జాబ్ మేళాకు నూజివీడు మున్సిపల్ పరిధిలో ఆన్‌లైన్‌లో నమోదైన నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కావాలని నూజివీడు మున్సిపల్ కమిషనర్ పీరయ్య కోరారు. నూజివీడు మున్సిపల్ పరిధిలో డ్వాక్రా మహిళ కుటుంబాల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న 295 మంది నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు సంబంధిత విద్యార్హతల ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కుట్ర : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర పన్నిందని మాజీ ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆరోపించారు. నూజివీడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ మాజీ సీఎం జగన్ ఆదేశంతో కోటి సంతకాలు సేకరణలో భాగంగా 40 వేల సంతకాలు సేకరించామన్నారు. ఉమ్మడి కృష్ణా జడ్పీ వైస్ చైర్మన్ గుడిమెళ్ళ కృష్ణంరాజు, ముసునూరు జడ్పీటీసీ ప్రతాప్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

18న నూజివీడు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ ఎన్నిక

నూజివీడు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో నూజివీడు యూనిట్ ఎన్నికలు ఈ నెల 18న నిర్వహించనున్నట్లు ఏపీ ఎన్జీవో ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. నరేంద్రబాబు తెలిపారు. ఈ నెల 11న నూజివీడు తాలూకా యూనిట్‌కు సంబంధించి అధ్యక్ష, సహాయ అధ్యక్షుడు, సెక్రటరీ తదితర 15 పదవులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నామినేషన్లను ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్వీకరిస్తామని అనంతరం అదేరోజు నామినేషన్లు పరిశీలించి తుది జాబితా ప్రకటిస్తామన్నారు. నామినేషన్లు ఉపసంహరణ అనంతరం 18న ఎన్నికలు నిర్వహించి అదే రోజు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తామన్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం. సాంబశివరావు, పరిశీలకునిగా జిల్లా జాయింట్ సెక్రటరీ ఝాన్సీ లక్ష్మీబాయి వ్యవహరిస్తారని తెలిపారు.

ట్యూషన్ సెంటర్ పరిశీలన

చాట్రాయి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరుగొలనుపేటలో కొలుసు పెద్ద రెడ్డియ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సెంటర్‌ను మంగళవారం మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలను మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు మంత్రి పార్థసారథి తన తండ్రి పేరిట స్థాపించిన ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేస్తున్నారని తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక టీడీపీ నాయకుడు కొమ్ము ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మినుము విత్తనాల పంపిణీ

ముదినేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మినప సాగులో రైతులు వ్యవసాయాధికార్లు, శాస్త్రవేత్తలు సూచించే యాజమాన్య పద్ధతులను అవలంబించాలని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి, చిగురుకోట పీఏసీఎస్ అధ్యక్షుడు చలసాని జగన్మోహనరావు కోరారు. మంగళవారం చిగురుకోట రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ రైతులకు మినుము విత్తనాల మినీ కిట్లను అందజేసింది. మండల వ్యవసాయాధికారి వేణుమాధవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జగన్మోహనరావు మాట్లాడుతూ మినుము సాగులో మెళకువలను గుర్తించాలని తెలిపారు. కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు కొడాలి కృష్ణ ప్రసాద్, కందేపి నరేంద్ర, ఐసీఆర్‌పీ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'మద్దతు ధర పొందండి'

ముదినేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ధాన్యం విక్రయాల్లో రైతులు దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వ మద్దతు ధరను పొందేందుకు ముదినేపల్లి మండలంలో వ్యవసాయశాఖ అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగం గా ఏడీఏ వెంకట మణి, మండల వ్యవసాయాధికారి బి. వేణు మాధవ్ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల వద్దకు వెళ్ళి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు నిర్దేశించిన నిబంధనలను వివరిస్తున్నారు. మంగళవారం మండలంలోని అత్తివాని చెరువు, వడాలి, ముదినేపల్లి, అప్పారావుపేట తదితర గ్రామాల్లో రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, ధాన్యంలో తేమ 17 శాతం వచ్చే వరకు ఆరబెట్టి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, కంగారుపడి దళారులకు తక్కువ ధరకు అమ్మవద్దని ఏఓ వేణుమాధవ్ తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకుని క్వింటాలుకు 'ఎ' గ్రేడ్ రకం రూ. 2389, కామన్ రకాలు రూ. 2369 చొప్పున ధరను పొందాలని కోరారు.